

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 15, మే 2025 | 16 పేజీలు


# వరంగల్‌లో మెరిసిన ప్రపంచ సుందరీమణులు

తెలంగాణ సంస్కృతి ఉట్టి పడేలా కట్టుబొట్టు...

బతుకమ్మ ఆడిన సుందరీమణులు...

స్వాగతం పలికిన వరంగల్, హన్మకొండ కలెక్టర్లు, సిపి



వివరాలు2లో..

## అందగత్తెల రాకతో మెరిసిన రామప్ప...



8లో..













## సిఎం పర్యటనకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు



16వ పేజీలో...




## వరంగల్‌లో మెరిసిన ప్రపంచ సుందరీమణులు....
## తెలంగాణ సంస్కృతి ఉట్టి పడేలా కట్టుబొట్టు...
## బతుకమ్మ ఆడిన సుందరిమణులు...
## స్వాగతం పలికిన వరంగల్, హన్మకొండ కలెక్టర్లు, సిపి

# వరంగల్‌లో మెరిసిన ప్రపంచ సుందరీమణులు



హన్మకొండ బ్యూరో.ప్రభాత వార్త.మే 14.

వరంగల్ నగరంలో ప్రపంచ సుందరీమణులు బుధవారం తెలంగాణ సంస్కృతి ఉట్టి పడేలా కట్టు బొట్టుతో మెరిశారు. సాయత్రం 5గంటలకు హన్మకొండ హరిత కాకతీయకు వివిధ దేశాల ప్రపంచ సుందరీమణులు చేరుకున్నారు. ముందుగా హరిత కాకతీయ ప్రాంగణంలో స్థానిక మహిళలతో బతుకమ్మ ఆట పాట పాడుతూ సందడి చేశారు. హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే ఇతర అధికారులు స్వాగతం పలికారు. టూరిజంశాఖ ఏర్పాటు చేసిన బస్సుల్లో హరిత కాకతీయ హోటల్ నుంచి వెయ్యి స్తంభాల ఆలయం చేరుకున్నారు. అక్కడ అధికారులు రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలికారు. అక్కడ ఉన్న మీడియాకు సుందరి మణులు చేతులు ఊపుతూ దేవాలయ ప్రాంగణంలోకి వచ్చారు. ముందుగా దేవాలయంలోకి వెళ్ళే ముందు అక్కడ ఏర్పాటు చేసిన నీటితో సుందరి మణులు స్వయంగా కాళ్ళు కడుక్కొని తుడుచుకొన్నారు. పిదప టూరిజం శాఖ అధికారి వెయ్యి స్తంభాల ఆలయం ప్రాముఖ్యత,దేవాలయం చరిత్ర సుందరి మణులకు వివరించారు.అతడు చెప్పిన దేవాలయ నిర్మాణం, చరిత్ర సుందరి మణులు ఆసక్తిగా విన్నారు. దేవాలయ విశిష్టత విన్న తర్వాత ఆలయంలోకి వెళ్ళారు. ఆలయ ప్రధాన అర్చకులు సుందరి మణుల కు ప్రత్యేక పూజలు నిర్వహచ్చారు. అనంతరం మంత్రోత్సవాలతో ఆశీర్వచనం చేసారు. అక్కడి నుండి వరంగల్‌లోని వరంగల్ కోటకు వెళ్ళారు

## సాంప్రదాయంగా చీరలు కట్టి.. నుదుటన తిలకం దిద్ది



జిల్లా సందర్శనకు వచ్చిన వివిధ దేశాల సుందరీమణులకు ఘన స్వాగతంహోటల్ హరిత కాకతీయ వద్ద సాంప్రదాయ బతుకమ్మ, సంగీత వాయిద్యాలతో సుందరీమణులకు ఆత్మీయ స్వాగతంవరంగల్ నగర సందర్శనకు వచ్చిన 20దేశాల సుందరీమణులుభారతీయ సాంప్రదాయ చీరకట్టులో వేయి స్తంభాల దేవాలయానికి వచ్చిన సుందరీమణులువివిధ దేశాల సుందరీమణుల రాకతో ప్రత్యేక సందడిఆనాటి కాకతీయ సామ్రాజ్య రాజధాని నగరం, వరంగల్ లోని చారిత్రక వేయిస్తంభాల దేవాలయం, వరంగల్ కోటను సందర్శించేందుకు హెరిటేజ్ వాక్ లో భాగంగా వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు బుధవారం సాయంత్రం హనుమకొండ కు చేరుకున్నారు. హైదరాబాద్ నుండి ప్రత్యేక బస్సు లో విశ్వ సుందరి పోటీల్లో పాల్గొంటున్న సుందరీ మణులు హనుమకొండ లోని టూరిజం హోటల్ హరిత కాకతీయ కు సాయంత్రం 4:35 గంటలకు చేరుకోగా పూలమాలలు వేసి వారిపై పూలు చల్లి హోటల్ వద్ద ఘన స్వాగతం పలికారు. హనుమకొండకు చేరుకున్న అర్జెంటీనా, బ్రెజిల్, బొలివియా, కెనడా, చిలీ, కొలంబియా, ఈక్వెడార్, ఎల్ సాల్వేడార్, గ్వాటేమాల, హైతీ, హోండూరస్, మెక్సికో, నికరాగ్వా, పరాగ్వే, పనామా, పెరూ, అమెరికా, సూరి నామ్, వెనుజుల, బెలిజ్ దేశాలకు చెందిన సుందరీమణులకు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళలు, సంప్రదాయ డోలు వాయిద్యాలతో ఆత్మీయ స్వాగతం పలికారు. హరిత కాకతీయ నుండి భారతీయ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే విధంగా వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు వేయి స్తంభాల దేవాలయానికి బయలుదేరారు. హనుమకొండ లోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయం వద్ద వివిధ దేశాల సుందరీమణులకు సాంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికిన మహిళలు.ఆలయ ప్రవేశ మార్గం వద్ద సుందరీమణులకు పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికిన వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆలయ ఆవరణలో ఉన్న కోనేరు ను పరిశీలించారు. వేయి స్తంభాల దేవాలయం ప్రాశస్త్యాన్ని వివరించే శిలా శాసనాన్ని పరిశీలించిన సుందరీమణులు. శిలా శాసనంలో ఉన్న ఆలయ చరిత్ర ని వివరించిన గైడ్. ఆలయం ఆవరణలో ఉన్న నంది విగ్రహం వద్ద ఫోటో షూట్‌లో సుందరీమణులు పాల్గొన్నారు. అనంతరం కల్యాణ మంటపాన్ని దర్శించారు. అనంతరం ప్రధాన ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసిన సుందరీమణులు. లేజర్ కాంతులతో దేదీప్యమానంగా వెలుగులతో ఉన్న ఆలయ పరిసరాలను సుందరీమణులు ఆసక్తిగా తిలకించారు. ఆలయం వద్ద ఫోటోలు దిగారు.















## ఘనంగా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

### హాజరైన ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు,టెస్కబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు

ఐనవోలు,ప్రభాతవా

ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం ఆవరణలో గల నూతన ఎల్లమ్మ ఆలయంలో విగ్రహ ప్రతి ష్టాపన మహోత్స వం కోమల్లపెల్లి సంపత్ కుమార్ రూత్విక బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,టెస్కబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు దంపతులు హాజర య్యారు.ముందుగా అర్చకులు గ వ్యాంత పూజలు, నిత్య ఉపాసన మంత్రన్యాసం గర్భాన్యాసం మూర్తి స్థాపన, ఎల్లమ్మ దేవి, గణపతి, సుబ్రమణ్య స్వామి విగ్రహాల ప్రతిష్టాపన, మహా పూర్ణాహుతి నూతన ఆలయ కుంభాభిషేకం, శాంతి కళ్యాణం నిర్వహించారు.ఒగ్గు పూజరులచే పెద్ద పట్నం వేశారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వరరావు దేవాలయ నిర్మాణం దాతలను శేష వస్త్రాలతో సత్కరిం చి తీర్థప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధానార్చకులు పాతర్లపాటి రవీందర్ దేవాలయ నిర్మాణ దాత శ్రీ పర్వ సర్వేశ్వర్ రావు యాదవ్ కుటుంబ సభ్యులు ముఖ్య అర్చ కులు పాతర్లపాటి శ్రీనివాస్ ఐ నవోలు మధుకర్ శర్మ వేద పండితులు గట్టు పురుషోత్తం శర్మ,విక్రాంత్ వినాయక్ జోషి, అర్చక సిబ్బంది ఒగ్గు పూజారులు, నాయి బ్రాహ్మణులు రజకులు పాల్గొన్నారు.



## మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ కు స్వాగతం పలికిన ఎంపీ ..డా.కడియం కావ్య ..

ప్రభాతవార్త సుబేదారి:

వరంగల్ పర్యటనలో భాగంగా వేయిస్తంభాల ఆలయానికి చేరుకున్న మిస్వరల్డ్ పోటీదారులకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం 22 మందితో కూడిన సుందరీమణుల బృందం నగరంలోని వేయిస్తంభాల ఆలయ నిర్మాణం, శిల్ప వైభవాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## హమాలీ యూనియన్ జిల్లా మహాసభలు

కేసముద్రం, మే 14, ప్రభాతవార్త

ఈనెల 18న స్థానిక లక్ష్మీసాయి గార్డెన్‌లో సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఎఐటియుసి, సిపిఐ మండల కార్యదర్శులు మంద భాస్కర్, చొప్పరి శేఖర్‌లు తెలిపారు. ఈమేరకు బుధవారం కేసముద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా మహాసభల కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ జిల్లా మహాసభలలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సుధీర్ఘంగా చర్చించి భవిశ్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ఎఐటియుసి, సిపిఐ రాష్ట్ర, జిల్లా నాయకులు ఈ మహాసభలకు హాజరై తమ గళాలు వినిపిస్తారన్నారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో వద్దేబోయిన లక్ష్మీనర్సయ్య, రాజ బోయిన శ్రీను, నరముల యాకయ్య, బిచ్చు, రాజు, యాకయ్య, రెంటాల వెంకన్న, నగేష్, తాటికాయల యాకయ్య, గణేష్, సాయి పాల్గొన్నారు.



## పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తేసేందుకు సమ్మర్ క్యాంపు

పర్వతగిరి, మే 14, ప్రభాతవార్త

విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడమే లక్ష్యంగా ప్రభుత్వ సమ్మర్ క్యాంపు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పర్వతగిరి జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్‌బాబు అన్నారు. బుధవారం 15 రోజుల వేసవి శిక్షన శిబిరం నేటితో పది రోజులు పూర్తయిన సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంపు వల్ల విద్యార్థులలో దాగివున్న వివిధ నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి ఈ శిక్షణ శిబిరం చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ముఖ్యంగా స్పోకెన్ ఇంగ్లీష్ డ్రాయింగ్ వంటి నైపుణ్యాలను పెంచుకోవడానికి ఆటల, వల్ల శారీరకంగా మానసికంగా దృడంగా ఎదగడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభుత్వం ప్రథమంగా ప్రారంభించిన ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రోజు సరాసరి 60మంది విద్యార్థులు ఈ క్యాంపుకు హాజరవుతున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం పోషక విలువలతో కూడిన స్నాక్స్‌తో పాటు అరటిపండ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, మహంకాళి, రామస్వామి, పీఈటి సురేష్‌సార్, జయరావు, స్పోకెన్ ఇంగ్లేష్ మేడం సుప్రజ పాల్గొన్నారు.



## సుందరగిరిలో వెలగని హైమాస్ లైట్లు

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం లో అభివృద్ధి కుంటుబడింది అనడానికి చిమ్మ చీకటే ఉదాహరణ గా చెప్పవచ్చు. లక్షలాది రూపాయలు వెచ్చించి ఆర్భాటంగా గ్రామం లో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్ల పనితీరును పట్టించుకునే వారు లేకపోవడం బాధాకరం. గత వారం రోజుల నుండి గ్రామం లో జరుగుతున్న వెంకటేశ్వర బ్రహ్మోత్సవాల దృష్ట్యా కూడా హైమాస్ లైట్లను మారామ్మాత్తు చేస్తలేరని చీకట్లో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు అంటున్నారు. కనీసం గురు, శుక్రవారం రోజుల్లో జరగబోయే బండ్లు తిరుగుట, రథోత్సవం దృష్ట్యా హైమాస్ లైట్లు వెలిగే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. నాణ్యత లోపంతో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లు అతి కొద్ది కాలం లోనే రిపేర్ రావడం దౌర్భాగ్యం అని అంటున్నారు.

# నేరాలు-దారుణాలు

## బీసీ వసతి గృహం బాలికకు కాంస్య పతకం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

ప్రభుత్వ బిసి బాలికల హాస్టల్లో ఉంటూ కరీంనగర్ ఎస్.ఆర్.ఆర్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న సిరిచందన డెహ్రాడూన్ లో జరిగిన ఏసియన్ పవర్ లిఫ్టింగ్ జూనియర్ విభాగంలో కాంస్య పథకం సాధించింది. ఏసియన్ యూనివర్సిటీ స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సిరి చందనను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. సిరిచందనను బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, జిల్లా యువజన క్రీడా అధికారి శ్రీనివాస్ అభినందించారు.

## జిల్లా జైలు,సఖి కేంద్రాన్ని సందర్శించిన మహిళా కమిషన్ మెంబర్

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:

శక్తి సదన్, సఖి, కారాగారాలను సందర్శించాలన్న జాతీయ మహిళా కమిషన్ ఆదేశాల మేరకు కరీంనగర్ లోని జిల్లా కారాగారాన్ని, సఖి కేంద్రాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కటారి రేవతి రావు బుధవారం సందర్శించారు.జిల్లా జైలులో మహిళా ఖైదీలతో మాట్లాడి వారికి ఏర్పాటు చేసిన సదుపాయాలు, అందిస్తున్న ఆహారం, వైద్య సేవలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖైదీల ఆధ్వర్యంలో ఇక్కడ ఏర్పాటు చేసిన అగర్బత్తుల ఉత్పత్తి కేంద్రాన్ని పరిశీలించారు.కరీంనగర్ సప్తగిరి కాలనీలోని సఖి కేంద్రాన్ని సందర్శించి రిజిస్టర్లు తనిఖీ చేశారు. స ఖి కేంద్రాన్ని ఆశ్రయించిన వారి వివరాలను పరిశీలించారు. బాధితులకు అందించిన న్యాయ, వైద్య, వసతి ఇతర సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళా కమిషన్ సభ్యురాలు వెంట జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సఖి కేంద్రం అడ్మిన్ లక్షి ్మ, కోఆర్డినేటర్ శ్రీలత ఉన్నారు.



## జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని కలిసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన వి.గంగాధర్ ను వారి కరీంనగర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా బుధవారం కలిసి పుష్పగుచాన్ని అందజేసి, శాలువాతో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో విశిష్ట అనుభవం కలిగిన విద్యావేత్త, ఇంటర్మీడియట్ విద్యా చరిత్రలో ఎన్నో చారిత్రాత్మక విజయాలను సాధించాలని ఆకాంక్షి ంచారు. బోర్డ్ వారి ఆధ్వర్యంలో నిర్వహింపబడే పలు కార్యక్రమాలకు చేయూతనిస్తామని, బోర్డు వారి నియమ నిబంధనలను చక్కగా అమలుపరచి కరీంనగర్ జిల్లా ఖ్యాతిని






# ప్రత్యేక ఆకర్షణగా హ్యాండ్లూమ్ స్టాళ్లు

**-మహిళా సంఘాల కృషిని ప్రతిబింబించేలా నాణ్యమైన ఉత్పత్తుల విక్రయాలు**

**-సందర్శకులను ఆకట్టుకునేలా స్టాళ్ల ఏర్పాటు**

*కాళేశ్వరం, మే 14, ప్రభాతవార్త*



సరస్వతి పుష్కరాల సందర్భంగా మహిళా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసిన హ్యాండ్లూమ్ స్టాళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. పవిత్ర సరస్వతి పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శనలో స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జి) స్టాళ్లు, హ్యాండ్లూమ్ మరియు టెక్స్‌టైల్ ఉత్పత్తుల స్టాళ్లు పెద్ద ఎత్తున సందర్శకులను ఆకట్టుకునేలా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఏర్పాటు చేశారు. స్టాళ్లు. పర్యవేక్షణ కు డిఆర్డీఓ నరేష్, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ లను ప్రత్యేక అధికారు లుగా నియమించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలు తమ కృషిని ప్రతిబింబించేలా నాణ్యమైన హస్తకళా ఉత్పత్తులు, సేంద్రీయ ఆహార పదార్థాలు, పచ్చడులు ఇతర గ్రామీణ ఉత్పత్తులను విక్రయాలు చేయనున్నారు. స్థానికంగా తయారైన ఈ ఉత్పత్తులు పుష్కర సందర్శకుల నుండి విశేష ఆదరణ లభించనుంది. అలాగే టెక్స్‌టైల్ మరియు హ్యాండ్లూమ్ స్టాళ్లలో పట్టు చీరలు, నూలు వస్త్రాలు, డిజైన్ దుస్తులు, చేనేత వస్త్రాలతో కూడిన ప్రత్యేక కలెక్షన్ ప్రదర్శించబడుతోందని పర్యవేక్షణ అధికారులు తెలిపారు. ఈ ప్రాంత హస్తకళల పరంపరను ప్రతిబింబిస్తూ పుష్కర సందర్శకులను ఆకర్షిస్తునున్నాయి. ప్రత్యేక ఆకర్షణగా మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులు తక్కువ ధరల్లో, నేరుగా ఉత్పాదకుల నుంచి వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. స్టాళ్లు ఏర్పాటు ద్వారా స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా బలపడేందుకు ఇలాంటి అవకాశాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పుట్ట మధు

*కాటారం, మే 14, ప్రభాతవార్త*



కాటారం మండలం గారెపల్లిలో చకినాల సారయ్య కుమార్తె నవ్య-వివేక్‌ల వివాహ వేడుకల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదింపజేశారు. అదేవిధంగా కాటారం మండలకేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్‌లో అనన్య-యశ్వంత్ వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదింపజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, సీనీయర్ మహిళా నాయకురాలు శ్రీలక్ష్మీ చౌదరి, వూర వెంకటేశ్వర రావు, గ్రామశాఖ అధ్యక్షులు కొండపర్తి రమేష్, ఉప్పు సంతోష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలు అక్షరాస్యత పట్ల అవగాహన కల్గి ఉండాలి

**-సిఎఫ్ఎల్ కౌన్సిలర్‌లు బాలక్రిష్ణ, రాజేష్, నాగరాజు**

*మహముత్తారం, మే 14, ప్రభాతవార్త*



ఉపాధి కూలీలు ఆర్థిక అక్షరాస్యత పట్ల అవగాహన కలిగి ఉండాలని సిఎఫ్ఎల్ కౌన్సిలర్‌లు బాలక్రిష్ణ, రాజేష్, నాగరాజులు అన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుసంధానంతో విడ్స్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మహముత్తారం మండలంలోని మాదారం, జీలపల్లి గ్రామంలో ఉపాధి కూలీలకు అవగాహన సదస్సు ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పొదుపు దాని ఆవశ్యకతను, బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ లను, డిజిటల్ మోసాల గురించి, సైబర్ క్రైమ్స్, బ్యాంకింగ్ లావాదేవీలు మొదలగు అంశాల పట్ల సిఎఫ్ఎల్ కౌన్సిలర్‌లు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధి హమీ కూలీలు, మహిళలు, రైతులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ల అప్పగింత

*కాటారం, మే 14, ప్రభాతవార్త*



కాటా రం మండలానికి చెందిన ముగ్గురు వ్యక్తులు తమ మొబైల్ ఫోన్‌లను పోగొట్టుకోగా సిఈఐఆర్ ఫోర్టల్ ద్వారా వాటిని కనుక్కొని అప్పగించినట్లు కాటారం ఎస్సై-2 ఏకుల శ్రీనివాస్ తెలిపారు. కాటారం మండలంలోని దామెరకుంట గ్రామానికి చెందిన కట్ట వెంకటేశ్వర్లుకు చెందిన ఒప్పో ఏ15, బస్వాపూర్ గ్రామానికి చెందిన బాసిక కొమురయ్యకు చెందిన రెడ్‌మీ 9ప్రో, అదేవిధంగా రేగులగూడెం గ్రామానికి చెందిన పి.లక్ష్మీకాంత్ ఒప్పో ఎఫ్11 మొబైల్ ఫోన్‌లు పోగొట్టుకోగా వాటిని కనుక్కొని తిరిగి వారికి అప్పగించినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో వారితో పాటు ప్రొహిబిషనరీ ఎస్సై గీత రాథోడ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## దేవాదాయ అధికారులకు దళిత ఎంపి కనబడడం లేదా..!

**-దళిత నాయకులు జక్కు శ్రవణ్**

*కాటారం, మే 14, ప్రభాతవార్త*



ప్రజల చేత ఎన్నుకోబడిన దళిత ఎంపీ దేవాదాయ శాఖ అధికారులకు కనిపించడం లేదా అని దళిత నాయకులు జక్కు శ్రవణ్ ప్రశ్నించారు. కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల స్వాగత తోరణాలలో దళిత ఎంపీని అవమానిస్తున్న దేవాదాయ శాఖ అధికారులు ప్రభుత్వ ప్రజల సొమ్ముతో నిర్వహిస్తున్న కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల స్వాగత ఫ్లెక్సీ లు కటౌట్‌లలో దళిత జాతికి చెందిన గడ్డం వంశీ ఫోటోలు పెట్టకపోవడం దళిత జాతిని అవమానపరచడమేనన్నారు. బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్నానని మైకుల్లో ఊదరగొట్టే మంత్రి శ్రీధర్ బాబుకి ఫ్లెక్సీ లలో కటౌట్‌లలో గడ్డం వంశీ ఫోటో పెట్టకుండా అవమానపరచడం మంత్రికి కనబడటం లేదా అని అన్నారు. ప్రజల సొమ్ముతో నిర్వహించే కార్యక్రమానికి ఆయన ఏదో ఇంట్లో సొమ్ముతో నిర్వహిస్తున్నట్టు మంత్రి అనునయులు నచ్చిన వారి ఫోటోలను మాత్రమే దేవాదాయ శాఖ వారు ఫ్లెక్సీ లలో పెట్టి ఫ్లెక్సీ లు కొట్టించడం దళిత జాతిని అవమానపరచడమేనని అన్నారు. ఇది పార్టీ వ్యవహారం కాదని, దళిత జాతినంతటిని చిన్న చూపుతో చూడడమేనని ఇలాంటి చర్యలు దళితుల పట్ల వ్యవహరించడం సబబు కాదని, మరొకసారి ఈ పద్ధతిని కొనసాగిస్తే ప్రత్యక్షంగా వారి విలువను కోల్పోతారని, ప్రోటోకాల్ పాటించాలని లేనియెడల దళిత నాయకుడు గడ్డం వంశీ కోసం పార్టీలకతీతంగా పోరాటం చేయుటకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరిస్తున్నట్లు కాటారం దళిత నాయకుడు జక్కు శ్రావణ్ డిమాండ్ చేశారు.

## మూసీ నదిలో మృతదేహం లభ్యం

*వలిగొండ మే 14 ప్రభాతవార్త*



మండలంలోని సంగం గ్రామ శివారు భీమ లింగం కత్వ సమీపంలో మూసీ నదిలో బుధవారం మృతుదేమో లభ్యమయింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై యుగంధర్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకి తీసి గుర్తించగా భువనగిరి పట్టణంలోని సింగన్నగూడెం చెందిన బేర సురేష్ (40)గా గుర్తించారు. మృతుడు కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడని, మృతిని మెడ చుట్టూ గాయాలై మూసీ నదిలో శవమైతేలాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించి గ్రామ పంచాయతీ సెక్రెటరీ జితేందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు..

## పులిగిల్ల జ్యోతి మృతికి సంతాపం

*కట్టంగూర్, మే 14, ప్రభాతవార్త*



మ్తండలంలోని కలిమేర గ్రామానికి చెందిన నిరుపేద మహిళ పులిగిల్ల జ్యోతి అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నల్లగాటి ప్రసన్నరాజ్ జ్యోతి మృతదేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఊట్కూరు ఏడుకొండలు, పిఏసియస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్, టిఆర్ఎస్ నాయకులు గుండాల మల్లేష్ గౌడ్, మేకల రమేష్, తండు సోమయ్య, కుంచం సంపత్, కత్తుల నాగయ్య. గదపాక శంకర్, సత్యనారాయణ, పుదీటి సత్యనారాయణ, కత్తుల వెంకన్న, పుదుటి పరమేష్, ముసుకు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్లు అరెస్ట్

*కోదాడ మే 14 ప్రభాతవార్త..*

. మండల పరిధిలోని కూచిపూడి శివారులో పేకాడుతున్న వ్యక్తులని పట్టుబడి చేసినట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కూచిపూడి శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని 2900 నగదు రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మనస్థాపంతో యువకుని ఆత్మహత్య

*. కోదాడ మే 14 ప్రభాతవార్త.*

. బీటెక్ లో ఫెయిల్ కావడంతో మనస్థాపం చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని గుడిబండలో బుధవారం చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కీర్తి వివేక్ హైదరాబాదులో బీటెక్ చదువుతున్నట్లు తెలిపారు. బిటెక్ ప్రథమ సంవత్సరంలో మూడు సబ్జెక్టులు ఫెయిల్ కావడంతో మనస్థాపం చెంది తన ఇంట్లో బాత్రూంలో చేయి, మెడ కోసుకొని మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతుని తండ్రి కీర్తి ఉపేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్ చేస్తున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

# మానవహక్కుల ఉద్యమ నేత ప్రొఫెసర్ బుర్ర రాములు ఆశయాలను కొనసాగిద్దాం

### వరంగల్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు తీగల జీవన్

మే 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

బుధవారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు), ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పి.డి.ఎస్.యు) జిల్లా కమిటీల ఆధ్వర్యంలో డాక్టర్ బుర్ర రాములు 14వ యాది సభ నిర్వహించి ఆయన చిత్రపటానికి ఘనంగా పూలతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు తీగల జీవన్ మాట్లాడుతూ బుర్ర రాములు సార్ తన జీవితాన్ని మానవ, పౌర హక్కుల కోసం త్యాగం చేశాడని గుర్తు చేశారు. తను బ్రతికున్నంత కాలం ప్రజల జీవితాలు మెరుగుపరచడానికి ప్రజలకు రాజ్యాంగం ద్వారా వచ్చిన హక్కులు పొందేలా పోరాటం చేశారన్నారు. అలాంటి బుర్ర రాములు ఈరోజు మన మధ్య లేకపోవడం పౌరహక్కులకు పెద్ద లోటుగా ఆయన తెలిపారు. టిపిటిఎఫ్ నాయకులు బైరి స్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో రాములు పాత్ర చాలా కీలకమైనదని, రాములు బ్రతి కున్నంత కాలం తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్యపరచాడు అని గుర్తు చేశారు. ప్రజాస్వామిక తెలంగాణ బుర్ర రాములు ఆశయంగా ఆయన గుర్తుచేస్తూ ప్రజాస్వామిక తెలంగాణ కోసం పోరాటం చేయడం ఆయనకు మనం ఇచ్చే నివాళిగా తెలిపారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు అప్పారావు మాట్లాడుతూ బుర్ర రాములు ఆశయాలను ఈ తరం విద్యార్థులు కొనసాగించాలని, విద్యార్థుల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఆదివాసుల పైన జరుగుతున్న దాడులను తక్షణం ప్రభుత్వం ఆపి శాంతి చర్చలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరాడు. నేటితరం విద్యార్థులు బుర్ర రాముడు స్ఫూర్తితో ప్రశ్నించేతత్వాన్ని, ప్రజాస్వామిక లక్షణాలను, మానవీయ దృక్పథాన్ని కలిగి ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహారావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్ కుమార్, కేయూ పరిశోధక విద్యార్థి మాదాసి రమేష్, జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ, జిల్లా నాయకులు ముషారఫ్, గణేష్, నాని, శంకర్, శేఖర్, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు ఇవ్వద్దు

### సిఐటియు ఆధ్వర్యంలో డీఈఓ ఆఫీస్ ముట్టడి

### భోజన కార్మికులకు పని భద్రత కల్పించాలి

### సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి

మే 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

హన్మకొండ జిల్లాలో హనుమకొండ, కాజీపేట, హసన్‌పర్తి, ధర్మసాగర్ మండలాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్ర ఫౌండేషన్ కు ఇచ్చే ప్రయత్నాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో హనుమకొండ డిఈవో ఆఫీసు ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగింది. అధికారుల మొండి వైఖరి నశించాలి, భోజన కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, సిఐటియు జిందాబాద్, భోజన పథకాన్ని అక్షయపాత్రకు అప్పగించొద్దని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు, ముట్టడి కార్యక్రమాన్ని తెలుసుకున్న సుబేదారి సీఐ సత్యనారాయణ రెడ్డి పోలీసులతో వచ్చి ధర్నా విరమించాలని పదేపదే సిఐటియు నాయకులను హెచ్చరించారు, సమస్యను పరిష్కరించాలని జాయింట్ మీటింగ్ ను ఏర్పాటు చేయాలని పోలీసులతో చర్చలు చేయడం జరిగింది. అనంతరం రేపు డీఈవో తో చర్చలు జరుగుతాయని ఫోన్లో మాట్లాడి తెలుపగా ముట్టడిని విరమించారు.. ఈ కార్యక్రమానికి నిడిగొండ రజిత అధ్యక్షత వహించగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి, హన్మకొండ జిల్లా సిఐటియు కార్యదర్శి రాగుల రమేష్ లు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి మధ్యాహ్న భోజన పథకాన్ని మహిళా పొదుపు సంఘాల సభ్యుల నుండి ఎన్నికైన నిర్వాహకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ నిర్వహిస్తున్నారని, వీరికి ప్రభుత్వం పని భద్రత కల్పించి కనీస వేతనాలు ఇవ్వాల్సింది పోయి పథకాన్ని ఇప్పుడు స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పి కార్మికుల పొట్టగొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ పథకం స్వచ్ఛంద సంస్థలకు అప్పగిస్తే విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారన్నారు. విద్యార్థులకు విద్యతో పాటుగా పౌష్టికాహారాన్ని అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన పథకం అక్షయపాత్ర వంటి ఫౌండేషన్స్ కు ఇవ్వటం ద్వారా పర్యవేక్షణ నాణ్యత లోపాలతో పలు రాష్ట్రాలలో ఇప్పటికే విమర్శల పాలు అయిందన్నారు. హనుమకొండ జిల్లాలో అంగన్వాడి కేంద్రాలకు సప్లై చేసే ఆహారంలో కూడా సరిగా నాణ్యత లేదని పిల్లలు తల్లిదండ్రుల ద్వారా ఇప్పటికే ఆ సంస్థ విమర్శలు ఎదుర్కొంటుందని తెలిపారు. హన్మకొండ జిల్లాలో డీఈవో వాసంతి గారు వెంటనే కార్మికులకు మరియు విద్యార్థులకు నష్టం చేకూర్చే ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకొని పథక నిర్వాహకులకు భరోసా కల్పించాలన్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ముట్టడి కార్యక్రమంలో కె.సక్కుబాయి, పి.సమ్మక్క, పర్వీన్,పి. పద్మ, సంధ్య, లక్ష్మి, రాధిక, విజయ, వసుంధర, రాణి, తస్లీమ్, షమీం, సరిత, కళ, శైలజ, నిర్మల, భద్ర, సుభద్ర, భాగ్యలత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.






# టి. మున్నూరు కాపు సంఘం హనుమకొండ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్ష కార్యదర్శులుగా కొత్త దశర్నథ, కొండ నాగరాజు

మే 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

మంగళవారం హనుమకొండలో టి మున్నూరుకాపు సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులుగా కొత్త దశర్నథ, కొండ నాగరాజు ఎన్నికైనట్లు టి. మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయిని రవీందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. సంఘం ముఖ్య సలహాదారు పుప్పాల రజనీకాంత్ ఆధ్వర్యంలో సాయిని



రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులుగా రాగం శెట్టి సత్యనారాయణ పటేల్, జినకల లక్ష్మణరావు, ఆకుల భూమయ్య, పుట్ట కిషోర్, ట్రెజరర్ గా కూరపాటి సత్య ప్రకాష్ రావు, జాయింట్ సెక్రటరీలు గా డాక్టర్ పంచనగిరి గిరి ప్రసాద్, పత్రి శ్రీకాంత్, హనుమకొండ జిల్లా టి. మున్నూరుకాపు సంఘం మీడియా కన్వీనర్ గా మొగిలి శ్రీనివాసరావు, బండారి సతీష్ పటేల్ ఎన్నికైనట్లు టి. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయిని రవీందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# బీసీ వసతి గృహం బాలికకు కాంస్య పతకం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

ప్రభుత్వ బిసి బాలికల హాస్టల్లో ఉంటూ కరీంనగర్ ఎస్.ఆర్.ఆర్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న సిరిచందన డెహ్రాడూన్ లో జరిగిన ఏసియన్ పవర్ లిఫ్టింగ్ జూనియర్ విభాగంలో కాంస్య పతకం సాధించింది. ఏసియన్ యూనివర్సిటీ స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సిరి చందనను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. సిరిచందనను బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, జిల్లా యువజన క్రీడా అధికారి శ్రీనివాస్ అభినందించారు.

# ఐకెపి హమాలీలకు తాడుకట్టు మామూలు ..2,000 ఇచ్చి వారి సమస్యలు పరిష్కరించాలి

### బొట్ల. చక్రపాణి జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్

మే 14, ప్రభాతవార్త, సుబేదారి :

జిల్లాలో ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాలలో పనిచేస్తున్న హమాలీలకు తాడుకట్టు మామూలు ఒక లారీకి 2000 రూపాయలు ఇవ్వాలని, రైతుల నుండి కాకుండా ప్రభుత్వమే నేరుగా ఒక బస్తాకు రూ 70 కూలీ ఇవ్వాలని ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సంఘం ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిఆర్వో గారికి అందజేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ... ఐకెపిలో పనిచేస్తున్న హమాలీలకు లారీ యజమానులు ఇచ్చే తాడుకట్టు మామూలు జిల్లా అధికారులు ఇవ్వనియడం లేదని ఆయన మండిపడ్డారు. కూలీ డబ్బులు రైతుల నుండి వసూలు చేసుకోవాలని చెప్పడంతో వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద గొడవలు అవుతున్నాయని అందుకె రైతుల నుండి కాకుండా ప్రభుత్వమే నేరుగా బస్తాకి 70 రూపాయలు ఇవ్వాలని హమాలీలకు సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దుమ్ము ధూళిలో వారు పనిచేయడంతో శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతూ అనారోగ్యాల పాలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రోజుకు నాలుగు పల్లి పట్టీలు, ప్రమాద బీమా ఇన్సూరెన్స్ గుర్తింపు కార్డు సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఎండ తీవ్రంగా ఉంది దీనితో వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది. వీరికి రోజుకు రెండుసార్లు మజ్జిగ,వాటర్, నీడ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ఐకెపి హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలనిఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా హమాలీ కార్మికులకు భవనిర్మాణ కార్మికుల తరహా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని, 50 సంవత్సరాలు పైబడిన హమాలీలకు నెలకు 9000 రూపాయల పెన్షన్ ఇవ్వాలనీ, అర్హులైన హమాలీలందరికీ ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు మంజూరు చేసి నిర్మించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో హమాలి కుటుంబ రెండు గుంటల స్థలమిచ్చి ఆఫీసు నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని లేనియెడల సంఘం ఆధ్వర్యంలో కార్మికులను కూడగట్టి పెద్ద ఎత్తున మా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు సంగాల మొగిలి, జిల్లా ఉపాధ్యక్షులు పుల్ల అశోక్, సంఘం జిల్లా నాయకులు కొంగటి సదానందం, బేరపాక కేశవయ్య, సాంబయ్య, ఎం. భాస్కర్, బి. నాగరాజ్, ఎం. శంకర్, పోషాలు, కే. భద్రయ్య, ఎం. రమేష్, ఎస్. అశోక్, ఎం. రాజయ్య, మామిడి స్వామి, రవి, జగన్, శ్రీనివాస్, కంటాత్మకూర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్

**విద్యార్థులను ఆదర్శనీయమైన విద్యార్థులుగా సిద్ధం చేయాలి**

**ఉపాధ్యాయులు నిత్యం విద్యార్థులనే అని మరిచిపోవద్దు**

**మంత్రి సీతక్క**

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*



జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యములో ఉపాధ్యాక్షులకు నిర్వహిస్తున్న శిక్షణ కేంద్రాలను పరిశీలించిన రాష్ట్ర పంచాయితీ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలని, ఉపాద్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్ ఉంటుందని మంత్రి వర్యులు సీతక్క అన్నారు బుధవారం గోవిందరావుపేట మండలం చల్వాయి మోడల్ స్కూల్లో అదేవిధంగా జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులకు గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు సీతక్క మాట్లాడుతూ, సమాజ స్థాపనలో విద్యార్థులను ఉత్తమమైన, ఆదర్శనీయమైన విద్యార్థులుగా సిద్ధం చేయాలని సూచించారు. ఉపాద్యాయులు ఉత్తమ విద్యార్థులను తయారు చేయగలుగుతారని, సామర్థ్యాల పెంపుకై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఉపాద్యాయుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని, తాను నేర్చుకుంటూ విద్యాబోధన చేసినప్పుడే విద్యార్థులలో గుణాత్మకమైన మార్పు సాధించవచ్చునన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, నూతన వి ష య ా ల న ు తెలియజేస్తాయని, ప్రతి ఉపాద్యాయుడు శిక్షణలో అందిస్తున్న అంశాలను ఆకలింపు చేసుకొని పాఠశాల స్థాయికి తీసుకెళ్లి విద్యార్థు ల్లో ఆశించిన, మార్పుల సాధన లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ జిల్లా విద్యా శాఖ అధికారి ఫణిని తో, మండల విద్యాశాఖ అధికారి గొంది దివాకర్, మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాయిని గూడెం లో రైతుల రాస్తారోకో

**తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని.**

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం**

**జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా**

*ములుగు, మే 14, ప్రభాతవార్త :*



ములుగు మండలంలోని రాయినిగూడెం, అంకన్న గూడెం, సర్వాపూర్ ఆయా గ్రామాల ఐకెపి సెంటర్లను. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ధాన్యం సెంటర్లలో. సుమారు గత 20 రోజులుగా. రైతులు ధాన్యాన్ని ఆరబోసి. ప్రభుత్వ షరతులకు అనుగుణంగా తూర్పాల బోసి. 20 రోజులు ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం మూలంగా అకాల వర్షాల మూలంగా ధాన్యం తడవడం జరిగిందన్నారు. తడిసిన ధాన్యాన్ని ఆయా సెంటర్లో పరిశీలించి. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి. ఎండి అంజాద్ భాషా పాల్గొని మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం. సెంటర్ నిర్వాహకుల నిరక్ష ్యం మూలంగా సకాలంలో లారీలు రాక అకాల వర్షం వల్ల రైతుల ధాన్యం తడిసిందన్నారు. కావున ప్రభుత్వమే తడిసిన ధాన్యాన్ని మరియు మొక్కలను రంగు మారిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు రైతులను ఆదుకోవాలని అన్నారు. ములుగు మండలం రాయని గూడెం గ్రామంలో రహదారి పైన రాస్తారోకో చేసి నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా సకాలంలో లారీలను పంపించి ధాన్యమును కొనుగోలు చేయాలని లేనిచో రైతులను సమీకరించి ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వాన్ని. ఈ పరిశీలన రాస్తారోకో కార్యక్రమంలో రైతులు రైతు సంఘం నాయకులు సుమారు 100 మంది పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు. తవిటి నారాయణ. మంకిడి కృష్ణయ్య. గొంది సాంబయ్య. వాసం తిరుపతి. ఆగమైన పోతయ్య. సాంబయ్య. ఇక ఎల్లారి. రామారావు. లక్షి ్మ సమ్మక్క. కొట్టం సమ్మయ్య. సంపత్. రవి. తదితరులు పాల్గొన్నారు.



## అకాలవర్షం,,,,అతలాకుతలం!

**పిడుగులవర్షం,,**

**ఊరంతాచీకటి మయం**

**భయందొళనలో. కాటాపురం పరిధి గ్రామాలు,**

**రాత్రిరెండు గంటలపాటు అయేమయం, అకాలవర్షంతొ**

**తడిసి ముద్ద యిన గుడిసెలు దాన్యంతడిసి గుండెలు**

**బాదుకున్న కాటాపురం రైతులు,**

*తాడ్వాయి ప్రభాతవాతవార్త (మే 14)*



తాడ్వాయి మండలంలో బుధవారం తెల్లవారుజామున అకాలవర్షం కురిసంది కొనుగోలు కేంద్రాల్లో అమ్మకానికి అరబోసిన దాన్యం బస్తాలు తడిసినవి, దాన్యంరాసుల్లోకి వర్షంనీళ్లు వచ్చిచేరాయి. కాటాపురంలోని ఐ కే పి కేంద్రంలో విక్రయానికి తెచ్చిన రైతుల దాన్యంరాసులు వర్షపు నీరంతా నిలిచింది మేడిశెట్టివెంకన్న లక్షి ్మ దాన్యం నీరంతాచేరింది దాన్యం తడవకుండా టార్ఫీన్లు కప్పినారు. అయినప్పటికి వరదనీరు చేరింది అద్దరినారాయణ సాయంటొ బార్యాభర్తలు నీల్లుభయటకు పోయెందుకు కాలువతీశారు. గడ్డంవెంకన్న బస్తాలు, దాన్యం రాసితడిసింది. సాయిరి వీరస్వామి బార్య కుమారుడు దాన్యంరాశిపై టార్ఫీన్లు కప్పారు. మిగతారైతులు కుడా తమప్రయత్నాలు చేశారు, గంగారం, దామెరవాయి, పంబాపురం, నర్సాపురం, వర్షానికి తడిశాయి, రైతులు లబో, దిబోమని గుండెలు బాదుకున్నారు. అదికారులు మాత్రంగ్రామాలను సందర్శించలేదని రైతులు ఆరోపిస్తున్నారు. వేలాదిరూపాయలు పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టపడి, దాన్యంచేతికొచ్చి అమ్మకానికి పోతె వర్షంకురిసి తడుసిందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. వేలాదిరూపాయలను తామునష్టపోవలసి వచ్చిందని తెలిపారు, తడిసిన దాన్యాన్ని సైతంప్రభుత్వం కొనుకోలు చేసిరైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. మండలంలోని కాటాపురం, పరిదిగ్రామాలలో గుడిసెలు వర్షానికి తడిసి ముద్దయినాయి కాటాపురం ,బెస్తగుంపు, ఎస్సీకాలనీ, ఐలాపురం, గంగారం, అన్నారు దామెరవాయి, భూపతిపురం, నర్సాపురం, బీరెల్లి, మేడారం గ్రామాలలొ గుడిసెలు తడిసి కూలెవిదంగా ఉన్నాయని బాదితులు లబొ, దిబొ మంటున్నారు. వ్యవసాయ అదికారులు గ్రామాలను సందర్శించక పోవడం వారినిర్లక్షానికి నిదర్సనంగా ఉందంటున్నారు. రెవిన్యూ అధికారులు కూడ వర్షానికి దెబ్బతిన్న, కూలిన ఇండ్లను పరశీలంచక పోవడం ఏమాత్రు సమంజసంగా లేదంటున్నారు. 48 గంటల పాటు తుపాను ప్రభావం ఉందని వాతావరణ శాఖ సూచింది రాత్రికి మళ్లి వర్షంకురిస్తె బారీ ఎత్తున గుడిసెలు కూలుతాయి. కొనుగోలు కేంద్రాల్లొ ఉన్నదాన్యం పెద్ద ఎత్తున తడుస్తుందని రైతులు అంటున్నారు.



## కాటాపురం లో ఉచితకంటిపరీక్షలు,,!!

**సూర్యస్వచ్చంద సంస్థ నిర్వహన**

**ప్రజలు ఈ అవకాన్ని వినియెగి గించు కోవాలె**

**నేడు కంటివైద్యశిబిరం**

*తాడ్వాయి ప్రభాతవార్తమే 14*

మండలంలోని కాటాపురంలో గ్రామపంచాయతీ ఆవరనలొ నెడు ఉచిత కంటిపరీక్షలు నిర్వహించబడును. సూర్యస్వచ్చంద సంస్థ ప్రతినిది తెలిపారు సూర్యహస్పటల్ మహబాద్ సంస్థ నిర్వహిస్తున్నారు. గ్రామంలోని వారందరే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈశిబిరానికి రావచ్చును. కంటిపరీక్షలు చేయించుకున్న పేషంట్లకు అద్దాలు ఇవ్వబడును, కంటి ఆపరేషన్ అవసరమైతె మహబాద్ పంపించి ఇక్కడి హస్పటల్ యందు ఆపరేషన్ చేయబడును. కంటి అద్దాలు కాలసిన వాల్లకు తక్కువ ఖర్చుతొ రూ799 లకె ఇవ్వబడును. సూర్యస్వచ్చంద సంస్థ సేవాట్రస్టు ప్రతినిది వైద్యిబిరం పోస్టర్ ను అవిష్కరణ చేశారు. కాటాపురం, బెస్తగుంపు, ఎస్సీకాలనీ, ఐలాపురం, క్రాస్ రోడ్డు గౌడకాలనీ, రామాలయ వీది, బొడ్రాయిగుంపు ఏరుయాలలొ విస్త్రతంగా పర్యటించి సూచించారు. పిల్లలు, పెద్దలు, మహిళలు శిబిరానికి హాజరుకావచ్చును. ఆపరేషన్ కావలసిన పేషంట్లను మహబాద్ హస్పటల్ కు పంపించును రూ2 వేలు పీజుతెచ్చుకోగలని తెలిపారు. ప్రజాప్రతినిదులు, వార్డనెంబర్లు, ఉద్యోగులు కూలీలు, జి పి కార్మికులు హాజరై కంటిపరీక్షలు చూయించుకోవచ్చును.

## చిన్నారిని ఆశీర్వదించిన నాగజ్యోతి

*ములుగు, మే 14, ప్రభాతవార్త :*



ములుగు మండలంలోని పంచోత్కులపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కవ్వం పల్లి బాబు మానస కుమార్తె ఐశ్వర్య కర్ణ వేదిక కార్యక్రమానికి హాజరై బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, జెడ్పి చైర్మన్ బడే నాగజ్యోతి ఆశీర్వదించారు. ములుగు మండల అధ్యక్షుడు స్థానికొమ్ము రమేష్ రెడ్డి, మల్లంపల్లి మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, ఎటునాగారం మండల అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, దుర్గం రమణయ్య, ముంజాల బిక్షపతి, లింగంపల్లి సత్యనారాయణ రావు, గడ్డమీది భాస్కర్, దూడ బోయిన శ్రీనివాస్, నేరెళ్ల శంకర్, మహేందర్, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మృత దేహం లభ్యం

*ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాత వార్త:*



వెంకటా పురం మండలంలోని శివాపురం గ్రామానికి చెందిన పానేం పద్మావతి భర్త శ్రీనివాస రావు, వయసు(42)వృత్తి కూలి, కంకల వాగులో పడి మృతి చెందిన ఘటన వెంకటాపురం మండలంలో చోటు చేసుకుంది. పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం పానేం పద్మావతి అనే మహిళా మంగళవారం వారం తెల్ల వారు జామున సుమారు 4:00 గంటల సమయంలో నిద్ర లేచిన తర్వాత బహిర్భుమి కొరకు తన ఇంటి వెనుక సమీపంలో ఉన్న కంకల వాగు ఒడ్డుకు వెళ్లి ప్రమాద వాశాత్తు వాగులో పడి మృతి చెందినట్లు తన తండ్రి అయిన దర్ర సమ్మయ్య తెలిపినట్లు పేర్కొన్నారు. దర్ర సమ్మయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై కె తిరుపతి రావు తెలిపారు.

# అకాల వర్షానికి దెబ్బతిన్న వడ్లను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

**కొనుగోలు కేంద్రంలో తడిసి ముద్దయిన వడ్లు**

**సరైన సమయంలో వడ్లు కొనుగోలు చేస్తే ఈ నష్టం జరిగేది కాదు**

**అకాల వర్షానికి కొట్టుకపోయిన వడ్లు కన్నీళ్లు పెట్టుకున్న రైతులు**

**అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్**

**బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ !! మాజీ జడ్పీ చైర్మన్‌బడే నాగజ్యోతి**

*ఏటూరునాగారం రూరల్,మే 14 ప్రభాత వార్త.*



మండలంలోని గోగుపల్లి గ్రామంలో అకాల వర్షం కారణంగా సరైన సమయంలో వడ్లను కొనుగోలు చేయక తడిసి ముద్దైన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమ్ముడానికి కొనుగోలు కేంద్రానికి తెచ్చిన వడ్లు, వడ్ల బస్తాలు వరదల్లో కొట్టుకపోవడంతో దిక్కు తోచని స్థితిలో రైతులు ఉన్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు కన్నీళ్లు పెట్టుకుంటే ఈ ప్రభుత్వానికి కనబడడం లేదా! రైతు లేనిదే రాజ్యం లేదు అలాంటి రైతులను ఇబ్బందులు పెట్టుకుంటే మీకు పుట్టగతులు ఉండవని ఆమె హెచ్చరించారు. కొనుగోలు కేంద్రానికి తెచ్చిన వడ్లను ఎందుకు కొనుగోలు చేస్తలేరో చెప్పాలని మీ నిరక్ష ్యం కారణంగా రైతులను నష్టపోతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఏటూరునాగారం మండల పార్టీ అధ్యక్షులు గడదాస్ సునీల్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ఎండి ఖజా పాషా, మాజీ వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కోనేరు నాగేష్, పిఎసిఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య, తాడూరి రఘు, ఈసం రామ్మూర్తి, కుమ్మరి చంద్రబాబు, కాళ్ల రామకృష్ణ, గండపెల్లి నరసయ్య, వావిలాల పోశయ్య, గోస్కుల రాంబాబు, ఏనుగుల మహేష్, సదానందం, గుజ్జేటి రాజశేఖర్, పెంచికల లక్ష్మీ నారాయణ, మెట్ట కంటి సమ్మిరెడ్డి, వెంకన్న, ఆడపు వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, పరమేష్, ప్రసాద్, రాంబాబు ఎలుకపల్లి వేణు, దాసరి యాదయ్య, మాదరి, అశోక్, బత్తుల యాదగిరి, అట్టం అమృత, బత్తుల ఉమా, ఈసం సమ్మయ్య, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి**

**పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క)**

*ములుగు, మే 14, ప్రభాతవార్త*



ములుగు ఆధ్వర్యంలో ములుగు జిల్లా పరిషత్ ప్రాంగణంలో జిల్లాలోని అర్హులైన శారీరక దివ్యాంగులకు వివిధ సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమమును నిర్వహించడం జరిగినది. ముందుగా ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి శిరీష స్వాగతోపన్యాసం చేస్తూ జిల్లాలో ఇప్పటివరకు దివ్యాగులకు అందించిన వివిధ సహాయ ఉపకరణాల గురించి మంత్రి కి వివరించారు. అనంతరం ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా విచ్చేసిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి దనసరి అనసూయ (సీతక్క) జిల్లాలోని అర్హులైన శారీరక దివ్యాంగులకు వారి చేతుల మీదుగా వివిధ సహాయ ఉపకరణాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని గోవిందరావుపేట మండలమునకు చెందిన దివ్యాంగుడు శనిగరపు నాగరాజు, వెంకటాపూర్ మండలం కు చెందిన సభావత్ లక్ష్మణ్ కు, బండారుపల్లి గ్రామముకు చెందిన గుండెపు శ్రీనివాస్ కు, ములుగు మండలమునకు చెందిన బొచ్చు శ్రీనివాస్ , అల్లా సురేష్ మరియు పెద్ద బోయిన శ్రీనివాసులకు 9 లక్షల 60 వేల విలువగల 6 రెట్రోఫిట్టేడ్ వాహనములు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మంత్రివర్యులు శ్రీమతి సీతక్క మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. దివ్యాంగత్వం అంటే కేవలం ఒక భాగానికి పరిమితం అని, వాదాన్ని మనస్సు దాకా రానివ్వవద్దని అన్నారు. శారీరకంగా ఉన్న దివ్యాంగతను మనస్సులోకి రానిచ్చి ఆత్మ న్యూనతతో, భవిష్యత్ గురించి ఎలాంటి ప్రణాళికలు లేకుండా దివ్యాంగులు నిరాశా ధోరణిలో ఉండరాదని అన్నారు. ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సహాయ ఉపకరణాలను వినియోగించుకొని తాము వెళ్ళే మార్గం లోనే కాదు, తమ జీవిత లక్ష్యాలను సాధించటంలో కూడా ముందుకు దూసుకు వెళ్లాలని సూచించారు. దివ్యాంగుల సంక్షేమం కొరకు ప్రభుత్వము కట్టుబడి ఉందని అన్నారు. దివ్యాంగుల అభివృద్ధి పట్ల ప్రభుత్వం సానుకూలతతో ఉన్నదని అన్నారు. దివ్యాంగులకు విద్యా పరమైన అంశాల్లో 4!! రిజర్వేషన్లు మరియు సంక్షేమ పథకాలలో 5!! రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందని తెలిపారు. మొన్న జరిగినటువంటి డిస్ట్రిబ్యూషన్ క్యాంపులలో దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిల్స్, స్టిక్స్, వినికిడి లోపం ఉన్నవారికి వినికిడి మిషన్లు ఇవ్వడం జరిగిందని, భవిష్యత్తులో మరిన్ని రెట్రో ఫిటెడ్ వాహనములు తెప్పించి పంపిణీ చేయగలమని తెలిపినారు. జిల్లాలో ఉన్న దివ్యాంగుల కొరకు అవసరమైన క్యాంపులు నిర్వహించి దివ్యాంగులకు ప్రభుత్వం నుండి రావలసిన వాహనములు మరియు పథకాలను అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమము నందు ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ స్థానిక మండల పరిషత్ అధికారి రామకృష్ణ , జిల్లా సంక్షేమాధికారి కార్యాలయ సిబ్బంది, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, సఖి, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బండారుపల్లిలో వ్రతం ఫౌండేషన్

# ఆధ్వర్యంలో ప్రీ స్కూల్ సంసిద్ధత మేలా

**మేళాను ప్రారంభించిన ఐసిడి ఎస్ జిల్లా అధికారిని కే. శిరీష**

*ములుగు, మే 14, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా మల్లంపల్లి సెక్టారు బండారుపల్లి గ్రామంలో 3 అంగన్వాడి కేంద్రాలలో వ్రతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రీ స్కూల్ సంసిద్ధత మేళా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ మేళా కార్యక్రమాన్ని ఐసి డిఎస్ జిల్లా అధికారిని కే శిరీష బుధవారం ప్రారంభించారు. ఈ సమావేశంలో డీ డబ్ల్యు ఓ శిరీష మాట్లాడుతూ పిల్లల్లో ఆటపాటలతో చదువుకునే సమగ్ర అభివృద్ధిని సాధించాలంటే అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. సెక్టార్ సూపర్వైజర్ మాట్లాడుతూ పిల్లలు చిన్న వయసులో నేర్చుకున్నదే జీవితాంతం ఉంటుందని వారి ప్రవర్తన మీదనే భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని తెలిపారు అంగన్వాడీ కేంద్రాలలో నేర్చుకునే పిల్లలలో మంచి ప్రవర్తన కనిపిస్తుందని అందుకే పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని ఆమె తల్లిదండ్రులకు సూచించారు. వ్రతం కోఆర్డినేటర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు పిల్లల సమగ్ర అభివృద్ధికి తోడ్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, కిశోర బాలికలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త

## రైతులను గోస పెట్టకండి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**తడిసిన ధాన్యం విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

*ఏటూర్ నాగారం, మే 14, ప్రభాతవార్త :*



ఏటూరునాగారం మండలం గోగుపల్లి గ్రామంలో తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి ఆ వరదలో వరి ధాన్యం తడిసి ముద్దవగా స్థానిక రైతు పెంచకాల లక్ష్మీ నారాయణ ఉదయం 5గంటలకు బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు చరవాణి ద్వారా మాట్లాడి తడిసిన ధాన్యం గురించి తెలుపగా వెంటనే స్పందించిన కాకులమర్రి లక్ష్మణ్ బాబు స్థానిక కలెక్టర్ తో ఫోన్ ద్వారా మాట్లాడి కలెక్టర్ కి వరదలో ఉన్న ధాన్యం గురించి వివరించి వెంటనే జెసిబి ని పంపించాలని కలెక్టర్ ని కోరగా వెంటనే స్పందించిన కలెక్టర్ జెసిబి ని పంపించి నీటి ప్రవాహాన్ని కాల్వల ద్వారా బయటకు మళ్ళించారు, అలాగే లక్ష్మణ్ బాబు మాట్లాడు, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు, వరదలో కొట్టుకుపోయిన వరి ధాన్యం మొత్తం అంచన వేసి రైతులకు న్యాయం చేయాలని కలెక్టర్ ను కోరారు, అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను మరింత గోస పెట్టకుండా ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డిమాండ్ చేశారు. ధాన్యం వర్షంతో తడిసి ముద్దయిందన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రతి గింజను కొనుగోలు చేయాలన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

**మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి**

*ప్రభాతవార్త ఏటూర్ నాగారం:*

మండలంలోని శివాపురం గోగుపల్లి గ్రామాల్లోఅకాల వర్షంతో నష్టపోయిన వరి రైతు కల్లా లను బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి బుధవారం సందర్శించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని ,అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం వెంటనే చెల్లించాలని ఆమె ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శివాపూర్ గూగుల్ గ్రామాలలో రైతులకు ప్రభుత్వం కల్లాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన పంట నీటిపాలవడంతో వారి పరిస్థితి దయనీయంగా మారిందని వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందని మరియు విశ్రాంత ఉద్యోగుల పెన్షన్లు రాక అనేక ఇబ్బందులు పడుతూ ఉంటే ప్రభుత్వం అందాల పోటీలకు 200 కోట్ల ఖర్చు పెట్టడం అవసరమా అని ప్రశ్నించారు. అదే 200 కోట్ల రూపాయలతో రైతులను పెన్షనర్లను ఆదుకోవచ్చు కదా అని సూచించారు ఇప్పటికైనా ప్రజాధనాన్ని వృధా చేయకుండా రైతుల పక్షాన నిలబడాలని డిమాండ్ చేశారు రైతులకు న్యాయం చేయని పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లను క్యాంప్ ఆఫీస్ లో ముట్టడిని చేపడతామని హెచ్చరించారు బిఆర్ఎస్ నాయకులు గడదాసు సునీల్ కుమార్ ,తుమ్మ మల్లారెడ్డి, మాదరి రామయ్య ,తాడూరి రఘు , గండేపల్లి నరసయ్య ,తుమ్మ సంజీవరెడ్డి, కాల్లరామకృష్ణ, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

# వంద గదుల సత్రాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

*కాళేశ్వరం, మే 14, ప్రభాతవార్త*



గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి 5 గంటల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా అధికారికంగా పుష్కరాలు నిర్వహణలో భాగంగా సరస్వతి మాత విగ్రహావిష్కరణ, ఘాట్లు కాళేశ్వర ముక్తీశ్వర స్వామి గోదావరి హారతిని ప్రారంభించనున్నారని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. బుధవారం రాత్రి సరస్వతి ఘాట్ తదితరు ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం 12 కోట్ల రూపాయలతో నిర్మించిన వంద గదుల సత్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సరస్వతి ఘాట్ ఆవరణలో కాశి దీక్షి త్ పండితులు, స్థానిక బ్రాహ్మనోత్తముల చేతుల మీదుగా హారతి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. 12 సంవత్సరాల తర్వాత సరస్వతి పుష్కరాలు గోదావరి, ప్రాణహిత అంతర్వాహిని సరస్వతి త్రివేణి సంగమంలో జరుగుతున్నాయని తెలిపారు. అనేక మంది భక్తులు పక్కనున్న మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్, ఆంధ్రప్రదేశ్ ల నుండి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. భక్తులు పుణ్య స్థానాలు ఆచరించేందుకు కావలసిన అన్ని సౌకర్యాలు గత నెల నుంచి జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో చేపట్టి పూర్తి చేశారని తెలిపారు. 15వ తేదీ నుంచి ప్రారంభమై 12 రోజులు పాటు కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం పోలీస్ యంత్రాంగం అందరూ పూర్తిస్థాయిలో ఎవరికి ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు కలిగించే కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్రావు పర్యవేక్షణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా భావించి పనులు పూర్తి చేశామని తెలిపారు. కాలేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆశీస్సులతో సరస్వతి మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని, ఈ మహోన్నత కార్యక్రమం చదువుల తల్లి సరస్వతి అమ్మవారు పుష్కర కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలని, ప్రజలు అందరికి పుణ్యం కలగాలని ఆయన తెలిపారు. ఈ మహా యజ్ఞంలో అందరు పాల్గొని పుష్కర స్నానాలు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ౹, పిఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, దేవస్థానం ఈవో మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం

*ఎడ్యుకేషన్ కేయూ, మే 14 ప్రభాతవార్త :*

కాకతీ య విశ్వవిద్యాలయ డిగ్రీ పరిక్షలు, విశ్వవిద్యాలయ పరిధిలోని ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ లోని మొత్తం 118సెంటర్లలో ప్రశాంతంగా ప్రారంభ అయినట్టు పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు, మొదటిరోజు రెండవ, ఆరవ సెమిస్టర్ (రెగ్యులర్) ప్రారంభమైనట్టు, టైం టేబుల్ ప్రకారం మిగితా పరిక్షలు జరుగుతాయి అని, బుధవారం నగరంలోని వివిధ కళాశాలలు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రంతో కలిసి సందర్శించినట్టు, అదనపు పరిక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ పి.వెంకటయ్య, డాక్టర్ తిరుమలదేవి ఉనట్టు తెలిపారు.

## కంప్యూటర్ సైన్స్ విభాగంలో శ్రవణ కుమారికి డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, మే 14 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ కంప్యూటర్ సైన్సు విభాగ పరిశోధకురాలు కుడికాల శ్రవణ కుమారి కి విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్తోరాటే ప్రకటించారు, డాక్టర్ కుడికాల శ్రవణ కుమారి "ఎన్హాన్స్డ్ సెంటిమెంట్ అనాలసిస్ అండ్ క్లాసిఫికేషన్ యూసింగ్ మెషిన్ లెర్నింగ్ అప్రోచెస్" అనే అంశంపై విభాగ సహా ఆచార్యులు డాక్టర్ బి. మంజుల పర్యవేక్షణలో పూర్తీ చేసారు. డాక్టర్ కుడికాల శ్రవణ కుమారి ప్రస్తుతం కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో (ఆటనామస్) కంప్యూటర్ సైన్స్ విభాగంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్గా సేవలందిస్తున్నరు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ కుడికాల శ్రవణకుమారిని అభినందించారు.

# తెలుగు సాంప్రదాయాన్ని అవమాన పరుస్తున్న ప్రపంచ సుందరీ మణులు

**పర్యటనను ఆపాలని భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో వేయి స్తంభాల దేవాలయం ఎదుట నిరసన**



*హనుమకొండ బ్యూరో : మే 14.ప్రభాత వార్త..*

తెలుగు సాంప్రదాయాన్ని అవమానపరుస్తూ ప్రపంచ సుందరీమణులు పర్యటించడాన్ని ఖండిస్తున్నామని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి అన్నారు. బుధవారం భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో వెయ్యి స్తంభాల దేవాలయం ఎదురు అందాల పోటీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం పోలీసులు వారిని అరెస్టు చేసి హన్మకొండ పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి మాట్లాడుతూ దేశంలో, ఇటు తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ కు ఒక ప్రత్యేకత ఉందని అన్నారు. వరంగల్ అంటేనే సంస్కృతి, సాంప్రదాయాలకు పెట్టింది పేరు అని, ఇలాంటి సాంప్రదాయాన్ని సంస్కృతి సాంప్రదాయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తుంగలో చెప్పుతున్నాయని ఆరోపించారు. ఈరోజు సాంప్రదాయాన్ని మరిచి సగం దుస్తులు ధరించి మిస్ వరల్డ్ గా నిలిచిన ప్రపంచ సుందరీమణులు వరంగల్ గడ్డపై తిరిగే అర్హత వారికి లేదన్నారు. తెలుగు ప్రజలకు సాంప్రదాయం నేర్పే నగరం ఓరుగల్లు నగరం అని, ఇలాంటి ఓరుగల్లు నగరం పై ప్రపంచ సుందరీమణులు వారి అందాలు తో వారి వేసుకున్న పొట్టి,పొట్టి దుస్తువులతో తెలంగాణ, తెలుగు సాంప్రదాయాన్ని అవమాన పరుస్తున్నారని తెలిపారు. ఈ ప్రపంచ సుందరీమణుల పోటీలకు సహకరించే నాయకులు, వారికి సపోర్ట్ చేసి మూడంచల భద్రత కల్పించడం సిగ్గుచేటున్నారు. దేశములో, రాష్ట్రాల్లో రోజురోజుకు పెరిగిపోతున్న హత్యలు, మానభంగాలకు కారణం ప్రపంచ సుందరీమణులు ధరించిన దుస్తులే వారికి శాపంగా మారుతున్నాయని, వారితో పాటు ప్రతి ఒక్క మహిళలను అదోలా చూస్తున్నారని అన్నారు. మహిళలు వారు ధరించే వస్తువులు ధరించవద్దని సాంప్రదాయంగా ధరించి సాంప్రదాయ పద్ధతులు పాటించాలని కోరారు. ఈ నిరసన తెలిపిన వారిలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మండ సదాలక్ష్మి ౹, సభ్యులు అనిత, కళ, మంచాల రమ, జయంత్, శివ పాల్గొన్నారు.

# అందగత్తెల రాకతో మెరిసిన రామప్ప

**రామప్ప ఆలయాన్ని సందర్శించిన ప్రపంచ సుందరీమణుల బృందం. అపూర్వ ఘన స్వాగతం పలికిన జిల్లా యంత్రాంగం. గిరిజన సాంప్రదాయ కొమ్ము కోయ నృత్య ప్రదర్శనలతో కళాకారుల స్వాగతం..**



*ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,*



వరల్డ్ హెరిటేజ్ దేవాలయంగా యునెస్కో వారిచే గుర్తింపు పొందిన రామప్ప ఆలయాన్ని బుధవారం 35 దేశాలకు చెందిన ప్రతినిధులతో కూడిన ప్రపంచ సుందరీమణుల టీమ్ సందర్శించింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పీ శబరీష్, జిల్లా అధికారులు, టూరిజం శాఖ అధికారులు ప్రపంచ సుందరీమణుల బృందానికి గిరిజన సాంప్రదాయ కొమ్ముకోయ నృత్య కళాకారుల ప్రదర్శన ద్వారా ఆత్మీయ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురాతన ఆలయం రామప్ప ఆలయాన్ని తిలకించి మంత్ర ముగ్ధులయ్యారు. ఆలయ తీరుతన్నులను తనివి తీర తిలకించి, ఆలయ చరిత్ర తెలుసుకొని ఫిదా అయ్యారు. తెలుగుదనం ఉట్టిపడేలా పట్టుచీర,పట్టు పరికిణిలు కట్టుకొని ,నుదుట తిలకం దిద్దుకొని అచ్చం తెలంగాణ అమ్మాయిల లాగా రామప్ప ఆలయంను ప్రపంచ సుందరిమణులు సందర్శించారు. ప్రపంచ సుందరిమణుల పర్యటన సజావుగా జరిగేలా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ప్రత్యేకంగా పర్యవేక్షి ంచారు. అనంతరం రామప్ప ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం వద్ద తెలంగాణ సాహిత్య అకాడమీ, భాషా సాంస్కృతిక శాఖ వారి రాణి రుద్రమదేవి వేషధారణలో తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ శ్రీమతి అలేఖ్య పుంజరి ఆధ్వర్యంలో కాకతీయ రాజుల పరిపాలన చారిత్రాత్మక అంశాలను నృత్య రూపం, రంజిత్ పేరణి నృత్య కళా బృందం వారిచే పేరణి నృత్యం, 65 మంది పేరణి కళాకారులతో సత్యం శివం సుందరం శివతాండవం, లైట్, సౌండ్ షో ప్రదర్శించారుఅనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ సాంస్కృతిక చారిత్రక కట్టడాలకు నిలయం ములుగు ప్రాంతమని, ఇక్కడికి ప్రపంచ సుందరిమణుల పోటీల కోసం 35 దేశాల నుంచి విచ్చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రకృతితో కలిసిపోయి శతాబ్దాల పాటు జీవించిన గిరిజనుల జీవన విధానం, ఆత్మగౌరవం స్వాతంత్రం కోసం రాజులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన సమ్మక్క సారలమ్మ ధీరత్వం నిదర్శనం ములుగు జిల్లా అని అన్నారు. ములుగు ప్రాంతం సృజనాత్మకతకు, దైవత్వానికి కేంద్రంగా ఉంటుందని, యునెస్కో గుర్తించిన వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్ప ఆలయం 13వ శతాబ్దంలో కాకతీయ రాజులు నిర్మించారని, ఈ ప్రాంత ఔన్నత్యం గొప్పతనానికి ప్రత్యేకగా ఈ నిర్మాణం నిలుస్తుందని అన్నారు. ప్రపంచ సుందరిమణుల పోటీల్లో పాల్గొనే మహిళలందరికీ ములుగు ప్రాంత ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి సీతక్క ప్రపంచ సుందరిమణుల వేదిక మీదికి ఆహ్వానించి గౌరవ సూచీకంగా ఘనంగా సత్కరించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి ఆధ్వర్యంలో రచించి ముద్రించబడిన కాకతీయుల కళా వైభవం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,, జిల్లా కలెక్టర్ టి.ఎస్ దివాకర జిల్లా ఎస్పీ శబరిష ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లు లేదు పింఛాన్ లేదు ఎట్లా బతకడం....

## నాలుగేండ్లకింద భర్త మృతి దీనస్థితిలో నిరుపేద కుటుంబం......

.ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల ధామెర గ్రామానికి చెందిన సాతూరి సామేల్ కుటుంబం దిన స్థితిలో ఉంది.....వివారాలకు వెళితే సామేల్ పుట్టుకతో వికలాంగుడు ఎడమ కన్ను కాయ కాసి పలు డాక్టర్లను సంప్రదించగా ఫలితం లేకపోయింది పిల్లలు లేనందున చిన్న వయసులో కూతురును పెంచుకొని వారు ఆమెకు ఉన్నత చదువులు చదివించారు పెండ్లి ఈడుకు వచ్చిన కూతురు రాధ భర్త నాలుగేండ్ల కింద భర్త మృతి చెందగా కాలం ఎల్లబోసుకుంటూన్నమని మీడియాకు వివరించారు. ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం లేదని అవేధన చేస్తున్నారు అదే క్రమములో గుంట స్థలాన్ని కొనుగోలు చేసి చిన్న గుడిసెలో ఉంటున్న క్రమంలో బుధవారం కురిసిన గాలి వానకు చెట్టు విరిగి గుడిసె మీద పడగా గుడిసె తో పాటు వంట సామాగ్రి ధ్వ వసం అయ్యాయని గ్రామస్తులు తెలిపారు సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేసి సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా గ్రామస్తులు తెలిపారు..



## అసైన్డ్ భూమిని అక్రమంగా పట్టా చేసుకున్న పట్టాలను రద్దు చేయాలి........

### దళిత హక్కుల పోరాట సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నిమ్మల మనోహర్....

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు 1991 లో ప్రభుత్వం హనుమకొండ జిల్లా ఎలుకతుర్తి మండల పరిధిలోని దండేపల్లి గ్రామానికి చెందిన ఖిసర్వే నెంబరు ఖి439 లో గల భూమిని “289 “మంది దళిత కుటుంబాలకు ప్రభుత్వం కేటాయించింది .ఇట్టి భూమిని గుంటూరు పల్లె గ్రామానికి చెందిన కమ్మ సామాజిక వర్గం వారు అక్రమంగా 63 ఎకరాల 15 గుంటల భూమిని కేవలం 33 మంది పేరున ధరణిలో పట్టాలుఖి పాసుపుస్తకాలుఖి పొంది ఆ భూమి నుండి దళితులను బలవంతంగా వెళ్లగొట్టి వారి ఆధీనంలో ఉంచుకున్నారు .కావున ఈ ప్రభుత్వం కేటాయించిన భూమిని ఉన్నత సామాజిక వర్గాలకు చెందిన వారు ధరణిలో అక్రమంగా పట్టా చేసుకున్న వారిపైన చట్టరీత్యా చర్య తీసుకుంటూఖి ప్రభుత్వ భూమిని నిబంధనఖికు విరుద్ధంగా పట్టా చేసుకున్న వారిపై చట్టరీత్యా చర్య తీసుకుంటూ అక్రమ ధరణి పట్టాలను రద్దు చేస్తూ దళితులకు సొంత భూమి హక్కు కల్పించాలని దళిత హక్కుల పోరాట సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నిమ్మల మనోహర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి శనిగరపు రాజకుమార్ గడ్డం రాజనర్సు ఆరేపల్లి చంద్రమోళి తండ మొండయ్య తదితరులు పాల్గొన్నారు.....




## జిల్లా మహాసభలను విజయవంతం చేయండి....

### సీపీఐ మండల కార్యదర్శి.ఉట్కూరి.

రాములుప్రభాత వార్త ఎల్కతుర్తి

ఈనెల 26 27 తేదీలలో జరిగే మహాసభలకు అధిక సంఖ్యలో పాల్గొనాలని సిపిఐ మండల కార్యదర్శి ఊత్కురి రాములు అన్నారు పేద ప్రజల కొరకు అనేక పోరాటాలు ఉద్యమాలు చేసిన పార్టీ సిపిఐ అని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని భూ పోరాటాలు చేసిన చరిత్ర మాధని ఆయన అన్నారు అదేవిధంగా రాష్ట్రంలో భూ పోరాటాలు నిర్వహించి పది లక్షల మంది నిరుపేదలకు భూమిని పంచిన చరిత్ర సిపిఐ పార్టీది అని అదేవిధంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చేసి ఘనత సిపిఐ దే అన్నారు ఈనెల 18న ఎల్కతుర్తి మండల మహాసభ జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు కామెర వెంకటరమణ సిపిఐ మండల సహయ కార్యదర్శి శనిగరపు రాజకుమార్ మండల కార్యవర్గ సభ్యులు తండా మొండయ్య నిమ్మల మనోహర్ గడ్డం రాజనర్సి ఇంజాల పోశయ్య పిన్ రెడ్డి మోహన్ రెడ్డి ఆరేపల్లి చంద్రమోళి సుర మొగిలి తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ ఉద్యోగులకు నగదు రహిత వైద్యము అందించాలి

### పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల కార్ వెంకటేష్ డిమాండ్...

ప్రభాత వార్త ఎల్కతుర్తి

చింతగట్టు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఇటీవల పెరాలసిస్ వచ్చిన సందర్భంగా రోహిణి హాస్పిటల్లో చేరిపించగా అతనికి లక్ష రూపాయలు వైద్యము ఖర్చులు అవుతుందని వైద్యులు తెలుపగా ఆర్థిక ఇబ్బందులతో ఉన్నానని ప్రభుత్వం నుంచి రావాల్సినటువంటి పెండింగ్ బిల్లులు రాక తీవ్ర మానసిక ఒత్తిడికి గురై ఉన్నారని అన్నారు ,ఇటీవలే తన కుమార్తె వివాహం చేశానని అంతేకాకుండా ప్రతినెల హౌసింగ్ తీసుకున్న



లోను డబ్బులు ఖర్చుకే సరిపోతున్నాయని అన్నారు .ఈ సందర్భంలో ఆర్కే వెంకటేష్ మాట్లాడుతూ కుటుంబంతో సుఖశాంతులతో ఉండాలని జిపిఎఫ్ డబ్బులు ,డిఏలు ,పిఆర్సి అతి త్వరలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా అన్ని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## అడ్వాన్స్ లీడర్షిప్ క్యాంప్ సెలెక్ట్ అయిన క్యాడేట్లకు అభినందనలు

ఎడ్యుకేషన్ కేయూ, మే 14 ప్రభాతవార్త :

14 మే 2025 బుధవారం నుండి పదిరోజుల వరకు హుజరాబాద్‌లోని కిట్స్ సింగాపురం కళాశాలలో జరుగు అడ్వాన్స్ లీడర్షిప్ క్యాంప్‌కు యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల పదవ తెలంగాణ బెటాలియన్ క్యాడేట్లు ముగ్గురు సెలెక్ట్ కావడం జరిగింది. సీనియర్ అండర్ ఆఫీసర్. కె నివేదిక, భాను రేఖ, ఎండి బాబా లను ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ అభినందించారు. కళాశాల ఆర్మీ విభాగం ఎన్సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ యస్ స్వామి మాట్లాడుతూ దేశంలో వివిధ రాష్ట్రాల క్యాడెట్లు ఈ క్యాంపులో పాల్గొని లీడర్షిప్ సంస్కృతి సాంప్రదాయాలు నైపుణ్యాలు ఎక్స్చేంజ్ జరుగుతుందని, గొప్పలీడర్‌కు ఉండే లక్షణాలను అలవర్చుకొని కళాశాల పేరును జాతీయస్థాయిలో తీసుకెళ్లాలని ఆశించారు. అదేవిధంగా సిఎటిసి 1 క్యాంప్ మామునూరులో జరుగుతుందని ఈ క్యాంపుకు పదిమంది క్యాడెట్స్ వెళ్లడం జరిగింది. క్యాంపు నుండి మెలకువలు డ్రిల్, ఫైరింగ్, కల్చరల్, మ్యాప్ రీడింగ్, ఫైర్ ఫైటింగ్ మొదలగు విషయాలలో నైపుణ్యం పొంది రావాలని కోరారు.




## కుష్టు వ్యాధిపై అవగాహన

బీమదేవరపల్లి మే 14 ప్రభాతవార్త:

కుష్టి వ్యాధిపై జిల్లా వైద్య బృందం అవగాహన కల్పించారు. బుధవారం రోజున వంగర ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలోని గ్రామాలైన భీమదేవరపల్లి కొత్తపల్లి వంగర గ్రామాల్లో వంగర ప్రభుత్వ ఆసుపత్రి





వైద్యులు డాక్టర్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య అధికారి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై గత ఏప్రిల్ నెలలో ఆశా వర్కర్ల తో కుష్టి వ్యాధిపై సర్వే చేసి అనుమానితులైన ఎర్రటి తెల్లటి స్పర్శ లేని మచ్చలు ఉన్న వ్యక్తులను పరీక్షి ంచి అవసరమైన వైద్యం అందించడం జరిగింది. వేసవి కాలం కావడంతో అధిక ఉష్ణోగ్రతతో వడదెబ్బకు నివారణ తీసుకోవాల్సిన జాగ్రత్తలు సవరక్ష చర్యలపై సైతం వివరంగా ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రుబీనా డాక్టర్ దినేష్ డాక్టర్ రాజశేఖర్ సూపర్వైజర్ మోహన్ స్థానిక ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బుర్ర రాములు ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

ఎడ్యుకేషన్ కేయూ, మే 14 ప్రభాతవార్త :

మానవ హక్కుల నేత ప్రొఫెసర్ బుర్ర రాములు 14వ వర్ధంతి సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ ఎస్డిఎల్సి ఈ ప్రాంగణంలో నివాళులు అర్పించారు. పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య వ్యక్తులుగా విచ్చేసిన భారత్ బచావో హన్మకొండ జిల్లా చైర్మన్ రాంబ్రహ్మం మాట్లాడుతూ ఎక్కడ హక్కులు అణిచివేయాపడుతున్నాయో, అక్కడ బుర్ర రాములు ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వంపై తన గళం వినిపించేవారని ఆయన జీవిత కాలం పీడిత తాడిత వర్గాల వైపు నిలబడి వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ వారి పక్షాన నిలబడేవారు అని వారు తెలిపారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా బుర్ర రాములు స్ఫూర్తితో విద్యార్థులు ముం దుండి పోరాడాలన్నారు. అనంతరం శోభరమేష్ మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో శ్రావణ్, సత్యనారాయణ, స్టాలిన్, వెంగల్‌రెడ్డి, ఓం బ్రహ్మం, రాజా మహమ్మద్, విద్యార్థి నాయకులు శివ, అనిల్, రాజేష్ పాల్గొన్నారు.



జనగామ వార్త

# డాక్టర్ అయిల చంద్రయ్యకు ప్రొఫెసర్‌గా పధోన్నతి

*లింగాలఘణపురం, మే 14 ప్రభాతవార్త :*

లింగాలగణపురం మండలం చీటూరు గ్రామానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అయిల చంద్రయ్యకు ప్రొఫెసర్‌గా పదోన్నతి దక్కింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ కళాశాల విద్యా కమిషనర్ అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. హైదరాబాదులోని ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుతం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అసోసియేట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ చంద్రయ్య తన ప్రాథమిక విద్యను ఒకటి నుండి ఏడవ తరగతి వరకు చీటూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పూర్తి చేశారు. హైస్కూల్ విద్యను జనగామ పట్టణంలోని ప్రెస్టన్ ఇనిస్టిట్యూట్లో చదువుకున్నారు. ఆ తరువాత ఇంటర్మీడియట్ విద్యను జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తి చేశారు. తరువాత డిగ్రీ విద్యాభ్యాసం కోసం సికింద్రాబాద్‌లోని సర్దార్ పటేల్ కళాశాలలో బిఎ పూర్తిచేసి ఉస్మానియా యూనివర్సిటీలో బీఈడీ, ఎంఎ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లో పీహెచ్డీ పూర్తి చేశారు. తాను డిగ్రీ పూర్తి చేసిన సర్దార్



పటేల్ కళాశాలలో1992లో లెక్చరర్‌గా చేరి ఎన్సిసి ఆఫీసర్గా, అకాడమిక్ కోఆర్డినేటర్‌గా, కళాశాల వైస్ ప్రిన్సిపల్‌గా, కళాశాల ప్రిన్సిపల్‌గా విధులు నిర్వర్తించారు. అదేవిధంగా అకాడమిక్ రంగంలోనే కాకుండా సేవారంగములో రక్తదాన శిబిరాలు, పచ్చదనం పరిశుభ్రత, ఎయిడ్స్ నివారణ, సైకిల్ ర్యాలీలు, వయోజన విద్య కార్యక్రమాలను వివిధ హోదాలలో 30సంవత్సరాలు సమర్థవంతంగా విధులు నిర్వహించి పెద్దల మన్ననలను పొందారు. 2020వరకు పనిచేసి తరువాత ప్రభుత్వ డిగ్రీ కళాశాల బేగంపేట్ ఉమెన్స్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్కాజ్గిరి ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఖైరతాబాద్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. 2015లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందారు. అలాగే 2010లో ఉత్తమ ఎన్సిసి ఆఫీసర్గా ప్రశంసలు అందుకున్నారు. ఎంతోమంది విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసం పొందేందుకు తన తోడ్పాటును అందించి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దారు. నిరంతరం విద్యారంగా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తూ ఉన్నారు డాక్టర్ అయిల చంద్రయ్య. తన కృషికి గుర్తింపుగా ప్రొఫెసర్‌గా పదోన్నతి లభించింది. చీటూరు గ్రామములోని అయిల బీరయ్య మల్లమ్మ సంతానమే డాక్టర్ అయిల చంద్రయ్య నిబద్ధతతో చదివి విద్యయే అభివృద్ధికి సోపానమని నమ్మి చిన్నస్థాయి నుండి ప్రొఫెసర్ స్థాయికి ఎదగడం స్థానిక ప్రజా ప్రతినిధులు విద్యావేత్తలు స్వచ్ఛంద సేవా సంఘ ప్రతినిధులు మిత్రులు గ్రామ ప్రజలు అభినందించారు. లింగాలగణపురం మండలంలోని గ్రామీణ మారుమూల ప్రాంతము నుండి డాక్టర్ చంద్రయ్య విద్యలో అత్యున్నత స్థాయికి ఎదగడం గర్వంగా ఉందని చీటూరు గ్రామప్రజలు సంతోషం వ్యక్తంచేశారు.

## ఘనంగా బొడ్రాయి తృతీయ వార్షికోత్సవం

*గోవిందరావుపేట ప్రభాతవార్త*



ప్తసర రాంపూర్ బొడ్రాయి ప్రతిష్టాపన తృతీయ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. బొడ్రాయి కమిటీ ఆధ్వర్యంలో రాంపూర్ ప్రజలంతా బోనాలతో బొడ్రాయి అమ్మవారి ప్రాంగణానికి తరలివచ్చి బోనాలు సమర్పించారు. వేదపండితులు డింగిరి రంగాచార్యులు, హరీష్ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య నాభిశిల తృతీయ వార్షికోత్సవ పూజలు, గణపతి హోమం, వాస్తు హోమం, కార్యక్రమాలను ఘనంగా వేద పండితులు నిర్వహించారు. గ్రామ దేవత బొడ్రాయి వద్ద గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేకంగా జల అభిషేకాలు, సామూహిక కుంకుమార్చన విశేష పూజలు వేద పండితులచే నిర్వహించారు. బొడ్రాయి, నాభిశీల,గ్రామ దేవతలను దర్శించుకున్న గ్రామ ప్రజలు పాడిపంటలు, గ్రామాన్ని చల్లగా చూడు తల్లి అని వేడుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ముందుగా వేద పండితులు బొడ్రాయి, కుంకుమార్చన విశిష్టతను వివరించారు. మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా బొడ్రాయి కమిటీ వాళ్లు మాట్లాడుతూ, సకల దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షి ంచారు. గ్రామ దేవత ఆశీర్వాదంతో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సంవృద్ధిగా పండి ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోమహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కూలేవిధంగా ఇస్మాయిల్ ఇల్లు,ఆదుకోండి,,!!

**పేదకుటుంబాన్ని ఆదుకో వాల ని గ్రామస్తులు విజ్ఞప్తి,**

**వర్షానికి తడిసిన ఇంటిగోడలు**

**ఎప్పుడుకూలుతుందో తెలియని**

**విదమని కుటుంబం ఆందో ళన**

*తాడ్వాయిప్రభాతవార్త (మే 14)*



మండలంలో కురిసిన కుండపోత వర్షానికి చాలా ఇండ్లు తడిసి కూలేవిధంగా మారాయి. కాటాపురం గ్రామంలో షేక్ టైలర్ ఇస్మాయిల్ గుడిసె బుధవారం తెల్లవారు జామున కురిసిన కుండపోత అకాలవర్షానికి తడిసింది. గోడలు తడిసి కూలాయి, ప్రమాదకరంగా మారడంతో కుటుంబసభ్యులు ఇస్మాయిల్ బార్య, మనుమరాలు రాత్రిసమయంలో లబో,దిబోమని కేకలు వేశారు. రామాలయ వీదిలోని 4 వ వార్డులోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముంద్రాతి రాజశ్రి, శ్రీనువాస్, లక్ష్మణచారి, ముంద్రాతి రాజమోళి, వెల్దింగురాజు, పల్నాటిరాంమ్మూర్తి, సయ్యద్ హుస్సేన్, ఎల్ రమేష్‌రమా, టి శేషమ్మ,,, సాయిరిశీనువాష్, తోటనర్సయ్య, తోటసత్యం, దుకాణం చారీ, దుకాణం కవిత, ఇంకాచాలమంది గిరామస్తులు కోరుతున్నారు. ఇస్మాయిల్ దిపేదకుటుంబం కుట్టుమిషన్ పనిచేస్తెనే పూటగడుస్తుందని గ్రామస్తులు తెలిపారు రాత్రంతా వర్షానికి తడుస్తూ కంటిమీద కునుకు లేకుండా భయందోళనలో ఉన్నారు గోడలు వర్షానికి తడిసి వర్షంనీరంతా గుడిసలోకి వచ్చింది ప్రమాదకరంగా ఉందని కుటుంబ సబ్యులు ఆందోళన చెందుతున్నారు.కుట్టుమిషన్ల ద్వారా బట్టలు కుట్టి గ్రామస్తులందరికి సేవలు అందిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. అటువంటి ప్రజాసేవలు చేసె సేవకుడు,పేదవాడు ఇల్లుకూలి పోయెవిదంగా ఉందనితెలిపారు. మంత్రిసీతక్క దృష్టిపెట్టి ఆకుటుంబాన్ని సందర్శించి ఆదుకోవాలని గ్రామస్తులు తెలిపారు. అదికారులు కుడగ్రామాన్ని సందర్శించి పరశీలించాలని కోరుతున్నారు.

## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

*నర్మెట, మే 14 ప్రభాతవార్త :*

హనుమాన్ దీక్ష స్వాములు నర్మెట మండలకేంద్రంలో బుధవారం ఘనంగా భక్తి శ్రద్ధలతో హనుమాన్ శోభాయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా 18అడుగుల హనుమాన్ విగ్రహాన్ని వాహనంలో ఉంచి గురుస్వామి ఆవిడపు లక్ష్మయ్య ఆధ్వర్యంలో భజనలతో వీధులలో ఊరేగిస్తూ రామనామ స్మరణ భక్తి గీతాలతో కార్యక్రమం చేపట్టారు. గత నెల 12న మాలధారణతో దీక్షలు ప్రారంభించిన స్వాములు ఈ నెల 22న హనుమాన్ జయంతిని పురస్కరించుకొని దీక్ష విరమణ చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ప్రజ్ఞాపూర్ సత్యనారాయణ బిజ్జ సత్యనారాయణ మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టగా స్వాములు భక్తులు, పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.



## సఖీ కేంద్రం సందర్శించిన ఉమెన్ కమిషనర్ మెంబర్

*జనగామ టౌన్, మే 14 ప్రభాతవార్త :*



మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న సఖి కేంద్రాన్ని ఉమెన్ కమిషనర్ మెంబర్ గద్దల పద్మ బుధవారం సందర్శించారు. ఈసందర్భంగాసంస్థలోని రికార్డులు రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం సఖి సిబ్బందితో మాట్లాడి వారి విధుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూగ్రామస్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలని, అందులో మహిళా కమిషనర్ వాట్సాప్ నంబర్‌ను కూడా తెలియజేశారు. అదేవిధంగా హెల్ప్‌లైన్ నెంబర్లు కూడా ఎప్పటికప్పుడు చెపుతూనే ఉండాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలన్నారు.

# మండల అభివృద్ధి కొమ్మురితోనే సాధ్యం

*బచ్చన్నపేట, మే 14 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండల అభివృద్ధి కొమ్మూరితోనే సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకుడు జంగిటి విధ్యానాథ్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్తల ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలోనే మండల అభివృద్ధి జరుగుతుందని మండల అభివృద్ధికి ప్రభుత్వ ఏర్పాటు తర్వాత సిసి రోడ్లు బిటి రోడ్లు తెచ్చారని అలాగే 10 సంవత్సరాలుగా రాని రేషన్ కార్డులు ప్రభుత్వ ఏర్పాటు తర్వాత వచ్చాయని ఇదంతా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ఘనత అని వారు పేర్కొన్నారు. ఇంద్రమ్మ ఇండ్లు కేటాయింపులలో పారదర్శకంగా ఇంద్ర మహిళలు పనిచేయాలని అర్హులైన నిరుపేదలకు కచ్చితంగా ఈ పథకం వర్తించేలా చూడాలని



మండల సీనియర్ నాయకులు నాయకులు సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అలసత్వానికి చోటు లేదని బంధుప్రీతికి తావివ్వరాదని అర్హులైన వారికి కచ్చితంగా ఈ పథకం అందేలా చూడాలని సీనియర్ నాయకులు సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి చేయవలసిన పనులు అలాగే రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి చేరేలా తీసుకోవాల్సిన చర్యల గురించి ముఖ్య నాయకులు, మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు, కార్యకర్తలు, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొని చర్చించారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని ఈ విషయంలో ఎవరి మాటను వినాల్సిన అవసరం లేదని ఇందిరమ్మ కమిటీలకు సూచించారు. కార్యకర్తలు నాయకులు సమిష్టి కృషితో రాబోయే పంచాయతీ ఎన్నికలలో విజయదుందుభి మోగించాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో జంగిటి విద్యనాథ్ నల్లగొని బాలకిషన్ గౌడ్, అల్వాల ఎల్లయ్య, కొడవటూరు దేవస్థాన కమిటీ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, కోడూరి మహాత్మ చారి మాజీ సర్పంచులు గిద్దెల రమేష్, మాసపేట రవీందర్ రెడ్డి, మేకల కవిత రాజు, వెంకట్ గౌడ్ దేవస్థానం డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి, బడుకోలు శ్రీనివాస్‌రెడ్డి, పిన్నింటి బాపురెడ్డి, నారాయణరెడ్డి.భూపాల్, ఆనందం, బాలరాజు, రమేష్, కరుణాకర్ మండల మహిళా నాయకులు వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలవికాస సహకారంతో కారల్ మార్క్సకాలనీలో చేతి పంపు ప్రారంభం



నర్సంపేట, మే 14, ప్రభాతవార్త

పట్టణంలోని మాదన్నపేట రోడ్డు ఒకటవ వార్డు పరిధిలో కార్లమార్క్స్ కాలనీలో బాలవికాస సహకారంతోటి చేతి పంపును ప్రారంభించారు. కారల్‌మార్క్స్ కాలనీలో గత 14 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేదలకు మంచినీటి సౌకర్యం లేకపోవడంతో కాలనీవాసులు కందికట్ల వీరేష్, న్యాయవాది సహకారంతో బాలవికాస వారిని కలిసి దరఖాస్తు చేసుకోగా స్పందించిన బాలవికాస సంస్థ కారల్ మార్క్స్ కాలనీలో బోరు వేసి పైపు కలెక్షన్ ద్వారా బోరింగ్‌ను ఏర్పాటు చేసి బాలవికాస వాటర్ ప్లాంట్ రాష్ట్ర కమిటీ సభ్యులు పుచ్చకాయల కృష్ణారెడ్డి, బాలవికాస చేతి పంపుల జిల్లా ఇంచార్జి మామిడాల ప్రశాంత్‌గౌడ్, కందికట్ల వీరేష్‌తో పాటుగా దొమ్మటి సంతోషన చేతి పంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలవికాస ప్రతినిధులు పుచ్చకాయల కృష్ణారెడ్డి ప్రశాంత్‌గౌడ్‌లు మాట్లాడుతూ బాలవికాస ఫౌండర్ బడుగు బలహీన వర్గాలు వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోని ఏరియాలలో బాలవికాస సహకారంతోటి చేతింపులు, వాటర్ ట్యాంకులు వాటర్ ప్లాంట్లు, మరుగుదొడ్లు, ఆర్థికంగా వెనుకబడిన చదువుకుంటున్న పిల్లలకు ఆర్థిక సహాయం, పుస్తకాలు, నోట్స్‌లు లాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు రాజకీయాలకు, మతాలకు ప్రాంతాలకు అతీతంగా సేవలు నిర్వహిస్తున్నామని అన్నారు. బాలవికాస సేవలను పేద ప్రజలు మరింత వినియోగించుకోవాలని భవిష్యత్తులో బాలవికాస స్వచ్ఛంద సేవ కార్యక్రమాలలో ప్రజలందరు పాల్గొని అభివృద్ధికి బాటలు వేసుకోవాలని అన్నారు. కార్ట్ మార్క్స్ కాలనీలో నివాసం ఉంటున్న పేదలు ఈ బోరింగ్ ప్రారంభమైందని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు బాలవికాస చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఆరిఫ్, గుజ్జుల శివ, పెండ్యాల మల్లేషన, పులిపాక రాజేష్, రవళి, ముప్పారపు రాజు, బాబా, ఈసంపల్లి మల్లేష్, కుక్కల నర్సమ్మ, శ్రీను, కోటి చాంద్‌బిహాసీనా, గుజ్జుల వెంకన్న, సాంబర్ సునీత, పోశాలు, మైరూ, నిషా, జ్యోతి, నాగమణి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## శ్రీవెంకటేశ్వర దేవాలయ ముఖద్వార తోరణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ఖానాపురం, మే 14, ప్రభాతవార్త



మండలంలోని బుదరావుపేట గ్రామంలో భూనీలా సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ ముఖద్వారా తోరణం(ఆర్చ్)ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుదవారం ప్రారంభించారు. శ్రీభూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి పుష్కర 12 వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న డా.బానోతు సారంగపాణి

నల్లబెల్లి, మే 14, ప్రభాతవార్త



మండలంలోని నారక్కపేట గ్రామంలో గత మూడు రోజుల నుండి చాలా వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ, భక్తి శ్రద్దలతో శ్రీపెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపిపి డా.బానోతు సారంగపాణి, పాల్గొని మాట్లాడుతూ నారక్కపేటలో ముదిరాజ్ కులస్తులు సంఘటితమై గ్రామ ప్రజల సహకారంతో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి విగ్రహాన్ని ప్రతిష్టాపన చేయడం శుభకరమని నారక్కపేట గ్రామంలో అన్ని కులాల ప్రజలు అన్ని వర్గాల వారి సహాయ సహకారాలతో ఇలవేల్పుగా కొలిచే దేవాలయాలు మరిన్ని నిర్మించుకునే లాగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పరపు రాంబాబు, ఓదెల రవి, మోర్తాల రామారావు, కారుకూరి శ్రీనివాస్, పెరుగు కృష్ణమూర్తి, పోగుల పైడి, కన్నూరి రమేష్, వక్కల తిరుపతి, ముక్కిన రాంబాబు, రాజు, కుడుతల రాజు, కదిరిక రాజు, ముక్కిన మాధవరెడ్డి ముట్టే ముత్నేని చంద్రశేఖర్, అజ్మీర మోహన్, పెరుమాండ్ల సురేష్, తిప్పారపు నాగరాజు, దయాకర్, శ్రీరాముల జగన్, మిడిదొడ్డి సురేష్, బూడిమె రమేష్, నౌగరి లింగం, దంచనాల విశ్వనాథంతో పాటు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కంఠమహేశ్వరస్వామిని దర్శించుకున్న డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి

నర్సంపేట, మే 14, ప్రభాతవార్త



మండలంలోని ఇటుకాలపల్లి గ్రామంలో శ్రీకంఠమహేశ్వర స్వామి- సురమంబదేవి కళ్యాణ మహోత్సవము, శ్రీరేణుక ఎల్లమ్మతల్లి, జమదగ్ని పండుగ సందర్భంగా ఇటుకాలపల్లి గ్రామస్తులను బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి వెంట సన్నిహితులు, భారతీయ జనతా పార్టీ శ్రేణులు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాము, గర్వందుల రవీందర్‌గౌడ్, పొడల రాజు, బుర్ర శ్రీకాంత్, బాయిని రమేష్, భూక్య అనిల్, సోనబోయిన సిద్దు, భూక్య మల్లేష్, జిల్లా నాయకులు నర్సంపేట నియోజకవర్గ నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, మండల నాయకులు, యువమోర్చ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు పార్టీ నాయకులు సన్నిహితులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల బ్రతుకులను బుగ్గిపాలు చేస్తున్న మోడి ప్రభుత్వం

నల్లబెల్లి, మే 14, ప్రభాతవార్త

కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చినటువంటి మోడి ప్రభుత్వం కార్మికుల బ్రతుకులను బుగ్గిపాలు చేస్తుందని భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, జిల్లా కోశాధికారి గొర్రె ప్రదీప్‌లు అన్నారు. బుదవారం మండలంలోని నారక్కపేట గ్రామంలో భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు జాతీయ కమిటీ ముద్రించినటువంటి గోడపత్రికను ఆవిష్కరించి మే 20వ తేదిన జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్నటువంటి కార్మికుల హక్కులను అమలు చేస్తున్నప్పటికి మునిగే నక్కమీద తాటికాయ పడ్డ చందంగా 44 లేబర్ చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడలుగా మార్చడం అంటేనే దేశంలో కోట్లాది మందిగా పనిచేస్తున్నటువంటి సంఘటిత అసంఘటిత రంగంలో ఉన్నటువంటి కార్మికులను వారి జీవితాలను బుగ్గిపాలు చేయడమేనని పాలకులకు కార్మికుల ప్రయోజనాల కంటే కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలే మిన్నగా బావించి ఎనిమిది గంటల పని దినాల స్థానంలో 12గంటల పని చేయాలని నిబంధనలను తీసుకురావడం బట్టి చూస్తే పాలకవర్గాలకు కార్మిక వర్గంపై ఉన్నటువంటి కపట ప్రేమని అర్థం చేసుకోవచ్చునని అందుకు కార్మికులు హక్కుల సాధన కోసంపోరాడకపోతే భవిష్యత్తు లేదని అందుకు మే 20వ తేదిన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడంతో సంఘటిత అసంఘటిత రంగంలో ఉన్నటువంటి కార్మికులు ఐక్యంగా ముందు వరుసలో ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు బొడికె సుమన్, రాజేషన, పెరుమాండ్ల నరేష్, శ్రీరాముల రవి, చిన్నమల్ల సంపత్, హనుమంతు, రాజు, రాజేందర్, రాంబాబు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా వారంలో ఒక రోజు పెద్దమ్మతల్లికి పూజలు చేయాలి

నల్లబెల్లి, మే 14, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా వారంలో ఒక రోజు పెద్దమ్మతల్లికి పూజలు చేయాలని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్, ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్‌లు అన్నారు. బుదవారం మండలంలోని నారక్కపేట పెద్దమ్మగుడి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో పెద్దమ్మతల్లి గుడులలో వారంలో ఒక రోజు పూజలు చేయాలని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా అధికారికంగా దేవాదాయ శాఖతో మాట్లాడి విధివిధానాలు రూపకల్పన చేయాలని, పెద్దమ్మ గుడి స్థల దాత సురబోయిన రాంబాబు, విగ్రహ దాత వైనాల అశోక్, పోతరాజు విగ్రహ దాత ఉప్పుల మహేష్, ముదిరాజ్‌లకు మెపా పక్షాన నరక్కపేట ముదిరాజ్‌ల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ మాట్లాడుతూ పెద్దమ్మతల్లి దీవెనలు ప్రతి ముదిరాజు బిడ్డకు ఉండాలని అష్టఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ముదిరాజు బిడ్డలు జీవనం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరి కిషన్, ఇంచార్జులు సిద్ద రాంబాబు, కాపటి శ్రీను, పెసర కుమారస్వామి, పెసరు సురేష్, ఉప్పుల మహేష్‌లతో పాటు గ్రామ పెద్దలు సిద్ద కృష్ణంరాజు, సిద్దం నటరాజు, సిద్దం కృషంరాజు, సిద్ద నటరాజ్, ఉప్పుల మహేష్, సిద్ద రాంబాబు, సునీల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా వారహి హోమంలో పాల్గొన్న పిసిసి సభ్యులు

నర్సంపేట, మే 14, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణానికి చెందిన సర్వాపురం శ్రీహనుమాన్ దేవాలయంలో నిర్వహిస్తున్న శ్రీహనుమాన్ మహాయాగం రెండవ రోజులో భాగంగా నిర్వహించిన వారాహి హోమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ ముఖ్య అతిథిగా కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ తల్లి పెండెం అరుణ, సతీమణి పెండెం లక్ష్మీరామానంద్, కుమారుడు యశ్వంత్, పెండెం అభినవ్‌లను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ, నర్సంపేట పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని కుటుంబ సమేతంగా వేడుకున్నట్లు పేర్కొన్నారు.

## విద్యుద్ఘాత బాదితునికి పరామర్శ

దుగ్గొండి, మే 14, ప్రభాతవార్త



మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన తుమ్మలపల్లి రామ్‌రాజ్ ఇటీవల విద్యుద్ఘాతంలో గాయాల పాలయ్యాడు. మండలంలోని అజార హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా బుదవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయకర్‌రావు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలు పరామర్శించారు. గాయాలు తీవ్రంగా ఉండటంతో అజార ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రామ్‌రాజ్‌కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. తాను అండగా నిలబడుతానని ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, తుమ్మలపల్లి మహేందర్ తదితరులు ఉన్నారు.

# సరస్వతీ నదీ పుష్కరాలకు సింగరేణి ఈతగాళ్లు

భూపాలపల్లి, మే 14, ప్రభాతవార్త



ఈ నెల 15 నుంచి 26 వరకు కాళేశ్వరం వద్ద అంతర్వాహిని గా ప్రవహిస్తున్న సరస్వతీ నది పుష్కరాలు జరుగుతున్నాయి. ఈ పుష్కరాలకు సింగరేణి సియస్సార్ నిధుల నుండి 78 లక్షల తో అనేక కార్యక్రమాలను చేపడుతున్నది. వీటితో పాటుగా ఈతగాళ్లను రిస్కు టీంలను సెక్యూరిటీ సిబ్బంది ని పంపుతుంది. మంచి నీటి బాటిల్స్ ను మజ్జిగ పాకెట్స్ లను భక్తులకు ఉచితంగా అందించే ఏర్పాట్లు చేస్తోంది. ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసింది. పోలీసువారికి రక్షణ పరికరాలను అందించింది. ఈతగాళ్లతో జియం ఏ రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ అన్ని విధాలుగా రక్షణ సూచనలు పాటించాలని సూచించారు.

# శ్రీగణపతిస్వామివారికి ఘనంగా అర్చనలు, అభిషేకములు

మేళ్లచెరువు మే 14 ప్రభాతవార్త

స్థానిక శ్రీఅరకల గణపతి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవిజయగణపతి దేవాలయంలో బుధవారం సందర్భంగా గణపతి హోమములు, సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, కీర్తనలు, గు డి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తి,యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ,స్వర్ణ యాజివెంకటనారాయణ,వామదేవ శివాచార్య అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నర్సరీలను, మొక్కలను శ్రద్ధగా పెంచాలి

మేళ్లచెరువు మే 14 ప్రభాతవార్త

మండలంలోని కంది బండ గ్రామంలో బుధ వారం నర్సరీలను, వన మహోత్సవ మొక్కలను, పల్లె ప్రకృతి వనములను, ఉపాధి హామీ పనులను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ నర్సరీలను, వనమహోత్సవంలో నాటిన మొక్కలను, పల్లె ప్రకృతివనంలో గల చెట్లను ప్రత్యేకశ్రద్ధతో పెంచాలని కోరారు. ఈ కార్య క్రమాలలో కార్యదర్శి షేక్ రషీద్,గ్రామపంచాయితీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ స్థాయి విద్యను బోధిస్తున్నాం

మేళ్లచెరువు మే 14 ప్రభాతవార్త



మండలం లోని రామాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సారథ్యంలో పురవీధులలో బడిబాట కార్య క్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధా నోపాధ్యాయులు భూక్యా రాములునాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉన్నత విద్యావంతులైన ఉపాధ్యాయులచే విద్యార్ధులకు కార్పోరేట్ స్థాయి డిజిటల్ క్లాస్‌లు, ఇంగ్లీష్ మీడియం, నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని, ఉచితంగా మధ్యాహ్న భోజనం, మినరల్ వాటర్, పాఠ్య పుస్తకాలు, నోట్ పు స్తకాలు, డ్రస్ కోడ్ దుస్తులు అందజేస్తున్నామని, విశాలమైన తరగతి గదులు, క్రీడా ప్రాంగణం, క్రీడల సామాగ్రి అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామని, 1వ తరగతి ను ంచి 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో 1 రూపాయి కూడా ఖర్చు లేకుండా విద్యార్ధులకు మంచి విద్యాబోధన అందజేస్తున్నామని అన్నారు. తల్లిదండ్రులం తా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న అనేక రాయితీలు, సౌకర్యాలు ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమాలలో గంధం రంగారావు,కొట్టె రవీందర్‌రావు,పిన్ని మధు,బొగ్గారపు మదన్‌మోహనగుప్త,అర్వపల్లి హనుమంతరావు,ఉయ్యాల నాగేశ్వరరావు,చంద్రశేఖరరావు,ఉపేందర్,శ్రీనివాసరావు,బాలాజీ,అరుణకు మారి,భాస్కర్‌రావుతోపాటు ఉపాధ్యాయ బృందం, స్కూల్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# పులిగిల్ల జ్యోతి మృతికి సంతాపం

కట్టంగూర్, మే 14, ప్రభాతవార్త



మండలంలోని కలిమేర గ్రామానికి చెందిన నిరుపేద మహిళ పులిగిల్ల జ్యోతి అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నల్లగాటి ప్రసన్నరాజ్ జ్యోతి మృతదేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఊట్కూరు ఏడుకొండలు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్, టీఆర్ఎస్ నాయకులు గుండాల మల్లేష్ గౌడ్, మేకల రమేష్, తండు సోమయ్య, కుంచం సంపత్, కత్తుల నాగయ్య. గడపాక శంకర్, సత్యనారాయణ, పుదీటి సత్యనారాయణ, కత్తుల వెంకన్న, పుదుటి పరమేష్, ముసుకు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్లు అరెస్ట్

కోదాడ మే 14 ప్రభాతవార్త..

. మండల పరిధిలోని కూచిపూడి శివారులో పేకాడుతున్న వ్యక్తులని పట్టుబడి చేసినట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కూచిపూడి శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని 2900 నగదు రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# మనస్థాపంతో యువకుని ఆత్మహత్య

. కోదాడ మే 14 ప్రభాతవార్త.

. బీటెక్ లో ఫెయిల్ కావడంతో మనస్థాపం చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని గుడిబండలో బుధవారం చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కీర్తి వివేక్ హైదరాబాదులో బీటెక్ చదువుతున్నట్లు తెలిపారు. బిటెక్ ప్రథమ సంవత్సరంలో మూడు సబ్జెక్టులు ఫెయిల్ కావడంతో మనస్థాపం చెంది తన ఇంట్లో బాత్రూంలో చేయి, మెడ కోసుకొని మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతుని తండ్రి కీర్తి ఉపేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్ చేస్తున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

మూసీ నదిలో మృతదేహం లభ్యం వలిగొండ మే 14 ప్రభాతవార్త మండలంలోని సంగం గ్రామ శివారు భీమ లింగం కత్వ సమీపంలో మూసీ నదిలో బుధవారం మృతుదేహం లభ్యమయింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై యుగంధర్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకి తీసి గుర్తించగా భువనగిరి పట్టణంలోని సింగన్నగూడెం చెందిన బేర సురేష్ (40)గా గుర్తించారు. మృతుడు కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడని, మృతిని మెడ చుట్టూ గాయాలై మూసీ నదిలో శవమైతేలాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించి గ్రామ పంచాయతీ సెక్రెటరీ జితేందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు..

# బొలెరో వాహనం, ట్రాక్టర్ " ఢీ ".. ఒకరు మృతి

మాడుగులపల్లి, మే 14ప్రభాత వార్త



నార్కెట్ పల్లి, అద్దంకి రాష్ట్ర రహదారి పై, బుధవారం ఉదయం 6 గంటల సమయం లో మిర్యాలగూడ నుంచి నల్లగొండ వైపు వెళుతున్న ట్రాక్టర్ ను,బులెరో వాహనం,వెనుక నుంచి ఢీకొట్టిన ఘటనలో, నల్లగంతుల రామయ్య(55) మృతి చెందాగా, గంధం వీరయ్య (45) కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి నట్లు ఎస్ ఐ కృష్ణయ్య తెలిపారు. వివరాలలోకి వెళితే మాడుగులపల్లి గ్రామ శివారులో ని నార్కెట్ పల్లి రాష్ట్ర రహదారి పై భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో, బులెరో వాహనం, ట్రాక్టర్ ను ఢీ కొట్టిన ఘటనలోమిర్యాలగూడ మండలం రుద్రారం గ్రామానికి చెందిన 8 మంది ట్రాక్టర్ పై చేపలు పట్టేందుకు వెళుతున్న క్రమంలో ప్రమాదం జరిగిందని, ఈ ప్రమాదం లో నల్లగంతుల రామయ్య (50) మృతి చెందగా, గంధం వీరయ్య(46) కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి లోచేర్పించినట్లు పోలీసులు తెలిపారు. మృతుని భార్య నల్లగంతుల నాగమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ కృష్ణయ్య తెలిపారు.




# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

భూపాలపల్లి, మే 14, ప్రభాతవార్త



ప్రభుత్వ రంగ సంస్థలు, లేబర్ కోడ్ లను, రద్దు చేయాలని నరేంద్ర మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ నెల 20 న తలపెట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను సింగరేణి లో విజయవంతం చేసి మోదీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కార్మికులకు పిలుపునిచ్చారు. భూపాలపల్లి ఏరియాలోని స్థానిక కొంరయ్య భవన్ లో కార్మిక సంఘాల జేఏసి నాయకులు బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో సిఐటియు జనరల్ సెక్రటరీ మంద నర్సింగరావు, ఏఐటియూసీ బ్రాంచి కార్యదర్శి మోటపలుకుల రమేష్, ఐ ఎన్ టి యు సి బ్రాంచి ఉపాధ్యక్షుడు బేతేలి మధుకర్ రెడ్డి, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు బడితెల సమ్మయ్య పాల్గొని ఈనెల 20న చేపట్టబోయే దేశవ్యాప్త సమ్మె వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడారు. మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ 100 సంవత్సరాలుగా సాధించుకున్న 44 లేబర్ కోడ్ లను నాలుగు చట్టాలుగా మార్చి కార్మిక హక్కులను బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే ప్రయత్నం జరుగుతుందని మండిపడ్డారు. ఈ నేపథ్యంలోనే అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాత రాజు సతీష్, సిఐటియు బ్రాంచి కార్యదర్శి కంపేటి రాజయ్య, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కేటీకే 5వ గనిలో గైర్హాజరు కార్మికులకు కౌన్సిలింగ్

భూపాలపల్లి, మే 14, ప్రభాతవార్త



సింగరేణి సంస్థలో 2022 నుండి 2024 మధ్యకాలంలో సగటు యూజి ఉద్యోగి హాజరు 6 పని దినాలు తగ్గిన విషయం గమనించబడింది. ఈ నేపథ్యంలో సీఎండీ ఎన్. బలరామ్ సలహా మేరకు, ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి సూచనలతో, 2024 సంవత్సరంలో 100 నుండి 191 మధ్య మాస్టర్లు మాత్రమే చేసిన ఉద్యోగుల కోసం ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమం కేటికే5 ఇంక్లైన్‌లో సంబంధిత ఉద్యోగుల కుటుంబ సభ్యుల సమక్షంలో నిర్వహించబడింది. కార్యక్రమంలో ఉద్యోగులు "100 మాస్టర్లు" అనే గణాంకాన్ని హాజరులో ప్రామాణికంగా తీసుకోవడం మానివేయాలని , విధిగా హాజరయ్యే అలవాటు పెంపొందించుకోవాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా గని మేనేజర్ జాకీర్ హుస్సెన్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రతి ఉద్యోగి ప్రతిరోజూ 8 గంటల పని సమయాన్ని పాటిస్తూ శత శాతం ఉత్పత్తి సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలి అని తెలిపారు. అలాగే, విధులకు క్రమం తప్పకుండా హాజరు కాని వారు సంస్థ నిబంధనలను ఉల్లంఘించిన వారిగా పరిగణించబడి, తగిన చర్యలు తీసుకునే అవకాశముందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగులు తమ బాధ్యతను గుర్తించుకొని, సంస్థ అభివృద్ధిలో భాగస్వాములుగా మారాలనే ఉద్దేశ్యంతో కౌన్సెలింగ్‌ను నిర్వహించినట్టు తెలిపారు. 40 ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల తో హాజరు అయినారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ సందీప్ కుమార్, గుర్తింపు సంఘం పిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి, ప్రతినిధి సంఘం పిట్ సెక్రటరీ చుంచుల గట్టు రాజు, క్లర్క్ రవి తదితరులు పాల్గొన్నారు.

# గౌడవృత్తి కత్తిమీద సాములాంటిది

**-గీత కార్మికుల ప్రమాధాల నివారణకై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ**

**-గౌడన్నలకు 100 కాటమయ్య రక్షణ కవచాల కిట్స్ పంపిణీ**

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**



*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*
గౌడన్నలు కల్లు గీయడానికి తరతరాల నుండి వస్తున్న మోకుల సహాయంతో తాటిచెట్టు పైకి ఎక్కె క్రమంలో అనేక మంది గౌడులు ప్రమాధాల బారిన పడుతున్నారని గౌడ వృత్తి కత్తిమీద సాములాంటిదని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసి కార్యక్రమంలో గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలను ఎక్సైజ్ సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్‌తో కలసి పంపిణీ చేశారు. అనంతరం బిసి వెల్ఫేర్ అధికారి నర్సింహస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. గత ప్రభుత్వం గౌడన్నలను మరిచి వారి ప్రాణాలను గాలికొదిలేసిందని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం గౌడన్నలకు వారి వృత్తిలో భాగంగా చెట్టు ఎక్కె క్రమంలో మోకు జారి కిందపడి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. అన్ని వృత్తుల కంటే గౌడ వృత్తి అత్యంత ప్రమాధకరమైందన్నారు. అలాంటి ప్రమాదాల వలన వారి కుటుంబాలు రోడ్డున పడే దుస్థితి ఏర్పడుతుందని దీనిని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన టెక్నాలజితో తయారుచేసిన కాటమయ్య రక్షణ కవచాల కిట్‌లను గౌడన్నలకు అందిస్తుందన్నారు. దీని వలన గీత కార్మికులకు ప్రమాదాలకు గురైతే చెట్టునుండి కింద పడకుండా రక్షణ కవచం అడ్డుకుంటుందని ఆ సమయంలో మరో గౌడన్న చెట్టుపైకి ఎక్కి అతన్ని కిందకు దించి ప్రమాధం బారినుండి కాపాడవచ్చన్నారు. జిల్లా వెనుకబడిన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమం కోసం పూర్తిస్థాయి సబ్సిడితో మహబూబాబాద్ నియోజకవర్గంలో 100రక్షణ కవచాల కిట్‌లను పంపిణీ చేసినట్లు తెలిపారు. వీటిని గీత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కిట్‌లు అందని వారు మరల ధరకాస్తు చేసుకుంటే వారికి పంపిణి చేయడం జరుగుతుందన్నారు. బెల్లంకొండ శ్రీనివాస్, వెంకన్న, రవి, మహబూబాబాద్ ఎక్సైజ్ సిఐ చిరంజీవి, తొర్రూరు సిఐ అశోక్, గూడూరు సిఐ బిక్షపతి, మహబూబాబాద్ ఎక్సైజ్ ఎస్సై మౌనిక, తొర్రూరు ఎస్సై రవళి, సిబ్బంది, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

## ఈపాస్ మిషన్‌ల ద్వారానే ఎరువుల విక్రయాలు జరుపాలి

**-మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,మే14,ప్రభాతవార్త:*



ఈపాస్ మిషన్‌ల ద్వారానే రైతులకు ఎరువుల విక్రయాలు జరుపాలని మహబూబాబాద్ మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని రైతువేధికలో ఇఫ్కో కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎరువుల డీలర్లకు నానో యూరియా ఉపయోగాలను వివరించారు. స్టాక్‌రిజిస్టర్ మెయింటైన్ చేయాలన్నారు. రైతులకు నాణ్యమైన ఎరువులను పంపిణీ చేయాన్నారు. అనంతరం మండలంలోని ఎరువుల డీలర్లకు ఇఫ్కో కంపెనీ అందజేసిన ఈపాస్ మిషన్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. ఇఫ్కో సేల్స్ మేనేజర్ బి.విశాల్, కంపెనీ ఉద్యోగులు బి.వీరన్న, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

## సిబిఎస్ఈ ఫలితాల్లో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో వందశాతం ఉత్తీర్ణత

**-ప్రిన్సిపల్ రమేష్‌కుమార్**

*మహబూబాబాద్ టౌన్,మే14,ప్రభాతవార్త:*



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సిబిఎస్ఈ పదొవతరగతి ఫలితాల్లో గూడూరు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (మహబూబాబాద్)లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాదించారని పాఠశాల ప్రిన్సిపల్ రమేష్‌కుమార్ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న 56మంది విద్యార్థులకు 56మంది ఉత్తీర్ణత సాదించారన్నారు. పాఠశాలలో నైపుణ్యం గల అద్యాపకులు ఉన్నారని విద్యార్థులపై ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటామన్నారు. ఎప్పటికప్పుడు టెస్టులు నిర్వహిస్తూ వెనుక బడిన సబ్జెక్టుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వారు నైపుణ్యం సాదించేలా కృషిశామన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు వసతి విషయంలో శ్రద్ధ తీసుకుంటూ పౌష్టిక ఆహారం అందిస్తూ వారి అభివృద్ధికి బాటలు వేస్తున్నామన్నారు. ప్రతి సబ్జెక్టులో ఆయా సబ్జెక్టులకు సంబందించిన అద్యాపకులు కృషిచేసి విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాదించేలా తీర్చిదిద్దామన్నారు. ఉత్తీర్ణత సాదించిన విద్యార్థులతో పాటు ఉపాద్యాయులకు, ఉపాద్యాయేతర సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. వచ్చే విద్యాసంవత్సరం కూడా ఇదే రీతిలో కృషి చేసి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను రాష్ట్రంలోనే మొదటిస్థానంలో నిలిచేలా కృషిచేస్తామన్నారు.

## సేవాలాల్ సేన మానుకోట మండల అధ్యక్షునిగా రమేష్‌నాయక్ ఏకగ్రీవం

*మహబూబాబాద్ టౌన్,మే14,ప్రభాతవార్త:*



సేవాలాల్ సేన మహబూబాబాద్ మండల అధ్యక్షునిగా మండలంలోని వేంనూరు గ్రామ శివారు పెద్దలింగ్య తండాకు చెందిన బోడ రమేష్‌నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోతు నందులాల్‌నాయక్ తెలిపారు. ఈ మేరకు బుధవారం స్థానిక ఒసి క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో సంబదిత నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రమేష్‌నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతలను తూచతప్పకుండా నెరవేరుస్తానని అన్నారు. సంఘం కోసం మండలంలోని అన్ని గ్రామాలు, తండాల్లో కమిటీలను ఏర్పాటు చేసి సేవాలాల్ సేన బలోపేతానికి కృషిచేస్తానన్నారు. నా ఎంపికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర కో కన్వీనర్ ధరావత్ వెంకన్ననాయక్, జాతీయ నాయకులు ధరావత్ మోతిలాల్‌నాయక్, రాష్ట్ర నాయకులు మాలోతు సురేష్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాదావత్ రాంబాబునాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ వినోద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

*మరిపెడ,మే14,ప్రభాతవార్త:*



కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న కార్మికవ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 20న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణలు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక విశ్రాంతి భవన్‌లో సంబందిత కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కార్పోరేట్‌ల ప్రయోజనాల కోసం కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. గతంలో కార్మికులు పోరాడి సాదించుకున్న 29చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్‌కోడ్‌లతో నూతన చట్టాలను తీసుకొచ్చారని అవి కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వాలు కార్మికుల పేరుతో బడ్జెట్ కేటాయించి ఆ బడ్జెట్‌ను కార్మికులకు దక్కకుండా నిధులను దారి మళ్లిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో అన్ని కార్మిక సంఘాల ఐక్యతతో కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ది చెప్పే విధంగా ఈ నెల 20న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిఐటియు అంగన్వాడి వర్కర్ యూనియన్ మండల అధ్యక్షురాలు కుమ్మరి కుంట జ్యోతి, నాయకురాలు ఉమ, బిల్డింగ్ వర్కర్ యూనియన్ అధ్యక్షులు కొండ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య పోరాటాలతోనే హక్కుల సాధన

*మరిపెడ,మే14,ప్రభాతవార్త:*
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామిలను అమలుచేయకుండా మభ్యపెడుతుందని ఐక్య పోరాటాలతోనే కార్మికుల హక్కులు సాదించుకోవచ్చని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ అన్నారు. బుధవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో నందిపాటి వెంకన్న అద్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేవనా స్వయంగా ముఖ్యమంత్రే దివాలా తీసే విధంగా మాట్లాడుతున్నారని ఆయన మాటలు ప్రజలను మోసగించే విధంగా



ఉన్నాయన్నారు. గత ఎన్నికల్లో 420హామిలు ఇచ్చి అందులో ఆరు గ్యారెంటీలు పూర్తిచేయకుండా నిధులు లేవని బుకాయించడం ఏంటని నిలదీశారు. పేద ప్రజలు ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇళ్ల మంజూరి ప్రక్రియ పూర్తిస్థాయిలో జరుగలేదన్నారు. మే19న తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. అదేవవిధంగా కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దుచేయాలని ఈ నెల 20న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. జిన్నా లచ్చయ్య, బోడపట్ల రాజశేఖర్, కొండ ఉప్పలయ్య, జిన్న మాధవి, నందిపాటి ఉప్పలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న శిక్షణ శిబిరాలు

*నర్మెట, మే 14 ప్రభాతవార్త :*
విద్యార్థులకు వేసవి సెలవులలో ప్రత్యేక శిక్షణ నిమిత్తం జిల్లా యువజన క్రీడలశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణా శిబిరాలు మండలంలోని ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్నాయి. కాగా, మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన శిక్షణా శిబిరాన్ని జిల్లా యువజన క్రీడల అధికారి బి. వెంకటరెడ్డి, రాకేష్ బుధవారం సందర్శించి విద్యార్థుల నుండి వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆత్మరక్షణ కోసం కరాటే అవసరమని అన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



హుజూర్‌నగర్‌టౌన్ మే 14 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని 5వ వార్డుకు చెందిన దాసరి యాదగిరికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రూ.60 వేలు మంజూరు కాగా ఆ చెక్కును లబ్దిదారుని కుమారుడు జానకిరాములుకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ పట్టణ అద్యక్షుడు తన్నీరు మ ల్లికార్జున్‌రావు మాట్లాడుతూ సిఎం సహాయనిధి నిరుపేదల పాలిట ఆర్థిక వరంగా మారిందని, ఎన్నో కుటుంబాలు సిఎం సహాయనిధి వల్ల లబ్ది పొందుతున్నారని అన్నారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ కమిటి సభ్యులు లచ్చుమళ్ల నాగేశ్వరరావు,సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొత్తూరు క్రాంతికుమార్‌లు ఉన్నారు.

## 20న జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి



హుజూర్‌నగర్‌టౌన్ మే 14 ప్రభాతవార్త

మే 20న అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. బుధ వారం పట్టణంలోని సుందరయ్యనగర్‌లో స్థానిక మహిళ కూలీలతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంకార్మిక వ్యతిరేక నిర్ణయాలతో వారి కుటుంబాలను వీధులపాలు చేస్తుందని విమర్శించారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా 4 లేబర్ కోడ్‌లను అమల్లోకి తీసుకు రావడానికి కృషి చేస్తుందన్నారు. అనేక చోట్ల వలస కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని అన్నారు. 20 న జరిగే దేశవా్యప్త సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తమ వ్యతిరేకతను ముక్తకంఠంతో తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతకాయల శ్రీను,ఇంటి తిరపయ్య,పిట్టల శ్రీను,చింతల వెంకటమ్మ,మోదాల గోపమ్మ,సైదమ్మ,పద్మ,ఈశ్వరమ్మ,సైదమ్మ తదితరులుపాల్గొన్నారు.

## లారీ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

హుజూర్ నగర్ టౌన్, మే 14, ప్రభాతవార్త :



హుజూర్నగర్ పట్టణంలోని ప్రధాన రహదారులతోపాటు మిర్యాలగూడ రోడ్డు చౌరస్తా వద్ద లారీ, కారు, ఆటో డ్రైవర్ల కు బుధవారం హుజూర్ నగర్ ఎస్సై జి ముత్తయ్య సిబ్బందితో కలిసి డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జి ముత్తయ్య మాట్లాడుతూ సిఐజి చరమందరాజు ఆదేశాల ప్రకారం వాహనదారులకు, భారీ, ఇతర వాహనాల డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడం తోపాటు రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహిం చామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడప రాదని ట్రాఫిక్ నిబంధనలు పాటించా లని, ప్రజల ప్రాణాలు డ్రైవర్ల చేతుల్లో ఉంటాయని విషయం మరిచి పోవద్దని ఈ సంద ర్భంగా వారికి తెలియజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా లారీ డ్రైవర్ విజయ రాజు కు బ్రీతింగ్ అనలైజర్ ద్వారా టెస్ట్ చేయగా అతని కి 538 ఎంజి గా నమోదు కాగా అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

## 20న కార్మిక సంఘాల సమ్మెకు సంపూర్ణ మద్దతు

. నేరేడుచర్ల మే 14 ప్రభాతవార్త

ఈనెల 20న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సంఘాల సమ్మెకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు బుధవారం తెలిపారు, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్చి యాజమాన్యాలకు అనుకూలంగా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ మే 20వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని, బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా ప్రజలను కార్మికులను బానిసత్వంలోకి తీసుకెళ్లే పద్ధతులు రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మ శాస్త్రాలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నదని ప్రస్తుతం కార్మిక చట్టాలను మార్చే ప్రయత్నం చేస్తున్నదని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను పెంచి పోషిస్తుందని కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు ఈనెల 20వ తేదీన సార్వత్రిక సమ్మెచేయాలని ఈ సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా తన సంపూర్ణ మద్దతు ప్రకటించినది తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘం కూడా ఈనెల 20వ జరిపే సమ్మెకు సిద్ధం కావాలనికోరారు

## ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలి



హుజూర్ నగర్ టౌన్, మే 14, ప్రభాతవార్త :

రాజకీయ పార్టీలు ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలని హుజూర్ నగర్ తహసిల్దార్ మందడి నాగార్జున రెడ్డి అన్నారు. గురువారం తహసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహించిన వివిధ రాజకీయ పార్టీల అఖిలపక్ష సమావే శంలో ఆయన మాట్లాడుతూ ఎన్నిక ల కమిషన్ నూతనంగా తెస్తున్న ఎన్నికల నియమావళిని ప్రతి రాజకీయ పార్టీ అనుసరించి స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలని ఆయన తెలిపారు. నూతన ఓటర్ల నమోదు, ఓటరు జాబితా సవరణల విషయం లో బూత్ లెవెల్ అధికారులకు సహకరిం చాలని కోరారు. రాజకీయ పార్టీల నేతలు నూతనంగా రూపొందించిన ఓటరు లిస్టులను పరిశీలించి ఏమైనా అభ్యం తరాలు ఉంటే సంబంధిత అధికారు లకు తెలియజేయాలన్నారు. ఈ సంద ర్భంగా పలు పార్టీల నాయ కులు ఎన్నికల సమయంలో ఓటరు జాబితా లో ఒక వార్డు నుంచి ఇంకొక వార్డుకు ఓట్లను అధికారులు ఇష్టం వచ్చినట్లుగా మార్పులు చేయకుండా నివాస గృహాల ఆధారంగా ఓటరు జాబితా ఉండేలా చర్యలు తీసుకోవా లని సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు, ఈడుపు గంటి సుబ్బారావు, సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి గుండు వెంక టేశ్వర్లు, సిపిఎం నాయకులు రేపాకుల మురళి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ములక లపల్లి రాంబాబు, టిడిపి నాయకులు కొమ్మ గాని వెంకటే శ్వర్లు, బీఎస్పీ పార్టీ నాయకులు కొండమీది నరసింహారావు తో పాటు ఇతర పార్టీల నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా అరిబండి జన్మదిన వేడుకలు

నేరేడుచర్ల మే 14 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు జన్మదిన వేడుకలను బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేశారుఈ కార్యక్రమం లో హుజూర్ నగర్ నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయ బాబు, మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిఎల్లబోయినలింగయ్య, మాజీ సహకార సంఘం చైర్మన్ అనంతు శ్రీనివాస్ గౌడ్, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంజమూరి రాములు, జెట్టి వెంకన్న, మర్రు శ్రీనివాసరావు, సుదర్శన్, ఇంజమూరు రాజేష్, పోకబత్తిన రాజేష్, భరత్ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# తొర్రూరు వార్త

## అంగరంగ వైభోవంగా లక్ష్మినర్సింహాస్వామి కళ్యాణం

### అధిక సంఖ్యలో హాజరైన భక్తులు

నెల్లికుదురు,మే 14, ప్రభాతవార్త



మండలంలోని నర్సింహుల గూడెం గ్రామ కోరగుట్టపై వెలిసిన శ్రీలక్ష్మినర్సింహాస్వామి మూడు రోజుల జాతరలో బాగంగా 2వ రోజు బుధవారం లక్ష్మినర్సింహాస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభోవంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మెన్ మద్దినేని ఐలయ్య తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ... లక్ష్మినర్సింహాస్వామి కళ్యాణం మహోత్సవ కార్యక్రమంలో గ్రామానికి చెందిన అనేక మంది దంపతులు కళ్యాణంలో పాల్గొనగా,అధిక సంఖ్యలక్ష భక్తులు హాజరైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మెన్ వద్ది నాగరాజు,ఆలయ కమిటీ సభ్యులు సామకూరి నరేష్,వనగండ్ల సుధాకర్,బానోతు సుధాకర్,పొన్నం మహేష్‌లతోపాటు పంచాయతీ కార్యదర్శి మణిధీప్,ఆలయ అర్చకులు శఠగోపం లక్ష్మినర్సింహాచార్యులు, బండి గుట్టయ్య,గ్రామ ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని యువకుడు మృతి : ఎస్సై చిర్ర రమేష్‌బాబు

నెల్లికుదురు,మే 14, ప్రభాతవార్త



మండలంలోని నైనాల గ్రామంలో యువకుడు ఉరివేసుకుని ఆత్మహాత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది.స్దానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు విలేకరులతో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...మండలంలోని నైనాల గ్రామానికి చెందిన మృతుడు కొండపల్లి తేజ (29) బుధవారం ఉదయం తన ఇంటిలో ఉరివేసుకుని వ్యక్తి కారణాలతో లేదా ఎవ్వరైన చంపి ఉంటారని అనుమానంతో మృతుని అక్క కొండపల్లి జిహ్నాని భర్త సాయికుమార్ స్దానిక పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైని ఎస్సై శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గునిగంటి కుటుంబానికి పలువురి సంతాపం

చిన్నగూడూరు,మే 14,ప్రభాతవార్త

మండలంలోని గుండంరాజుపల్లి గ్రామానికి చెందిన గునిగంటి రాజన్న, జగన్ మోహన్, కమలాకర్‌ల తండ్రి గునిగంటి బుచ్చాలు బుధవారం తెల్లవారుజామున మరణించారు. దీంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ బుచ్చాలు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, బండి పుల్లయ్యతో పాటు పలువురు రాజకీయాలకు అతీతంగా గునిగంటి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు.



# వసంతోత్సవం...చక్రస్నానం

## భక్తులను అలరించిన వేడుకలు
## బ్రహ్మోత్సవాల్లో చివరి ఘట్టాలు

*గూడూరు, మే 14, ప్రభాతవార్త*

గూడూరులోని లక్ష్మీనారాయణస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల వేడుకలు బుధవారం నాటితో చివరి ఘట్టానికి చేరుకున్నాయి. ఈనెల 8న ఈ బ్రహ్మోత్సవాలు ప్రారంభంకాగా ముందుగా నిర్ణయించిన మేరకు రోజువారి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణోత్సవం తర్వాత మంగళవారం సాయంత్రం బండ్లుతిరుగుడు వేడుక, అశ్వవాహన సేవ నిర్వహించగా బుధవారం ఉదయం దోపుసేవ నిర్వహించి దేవతామూర్తులను గరుడ, హనుమద్వాహనాల మీద ఊరేగించి భక్తులకు సందర్శన భాగ్యాన్ని కలిగించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వసంతోత్సవ వేడుక కన్నుల పండుగగా జరిగింది. దేవతామూర్తుల విగ్రహాలను అర్చకులు పట్టుకొని సంగీత వాయిద్యాలకనుగుణంగా నృత్యం చేస్తుండగా ఈ వేడుకను తిలకించేందుకు తరలివచ్చిన మహిళాభక్తులు తమ వెంట తెచ్చుకున్న రంగులను (బుక్కాగులాలు) దేవతావిగ్రహాలపై చల్లుతూ హోళీకేళీ కొనసాగించారు. రంగులతో నిండిపోయిన దేవతామూర్తులను ఆ తర్వాత అర్చకుల వేదమంత్రాల మధ్య అభిషేకించారు. మరో ముఖ్య ఘట్టమైన చక్రస్నాన వేడుకలో కూడా భక్తులు పాల్గొని తరించారు. దేవతామూర్తులను స్థానిక పాకాలవాగు వద్దకు ఊరేగింపుగా తీసుకువెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాగు నీటిలోకి దిగిన అర్చకులు చక్రస్నానం నిర్వహించారు. వారితో పాటు పలువురు భక్తులు ఈ వేడుకలో పాలుపంచుకున్నారు. ఆలయ స్థానాచార్యులు వేదాంతం వరదరాజాచార్యులు, ఆలయ అర్చకులు వేణుగోపాలాచార్యుల ఆధ్వర్యంలో అర్చక బృందం ఈ వేడుకలను వేదమంత్రాల మధ్య నిర్వహించారు.





## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

*గూడూరు, మే 14, ప్రభాతవార్త*

ఈనెల 20న దేశవ్యాప్తంగా 18 కార్మికసంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో మండలానికి చెందిన కార్మికులు పాల్గొని జయప్రదం



చేయాలని ఎఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్‌లు కోరారు. ఈమేరకు బుధవారం వారు స్థానిక హమాలీ కార్మికులను కలిసి మాట్లాడారు. గతంలో ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాస్తూ కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని, దీనికి వ్యతిరేకంగా కార్మికసంఘాలు కొనసాగిస్తున్న పోరాటాల్లో భాగంగా ఈనెల 20న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను జరపతలపెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసం రామయ్య, కటకం బుచ్చిరామయ్య, బందెల వీరస్వామి, వాంకుడోతు శ్రీనివాస్, దారావత్ దేవేందర్ పాల్గొన్నారు.

## ఊట్లలో వాటర్‌ప్లాంటు ప్రారంభం

*గూడూరు, మే 14, ప్రభాతవార్త*

మండలంలోని ఊట్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంటును జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్ బుధవారం ప్రారంభించారు. హుసేన్‌నాయక్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో పలు గ్రామాల్లో వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఊట్ల గ్రామంలో కూడా ఏర్పాటు చేసిన ఈ ఆర్ఓ ప్లాంటును తన పర్యటనలో భాగంగా బుధవారం హుసేన నాయక్ స్విచ్ ఆన్ చేసి ప్లాంటును లాంఛనంగా ప్రారంభించారు. రక్షిత మంచినీరు లభించే ఈ వాటర్ ప్లాంటును గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట స్థానిక బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## మా పొలాలకు దారి మూసేయొద్దు

*గూడూరు, మే 14, ప్రభాతవార్త*

తమ పొలాలకు వెళ్లే దారిని గేటు పెట్టి మూసివేయవద్దంటూ గూడూరు



ఎస్సీ కాలనీకి చెందిన దళిత రైతులు డిమాండ్ చేసారు. పట్టణంలోని కోడిచెరువు సమీపంలోని శిఖం భూమిలో కాలనీకి చెందిన 14 కుటుంబాలు గత అనేక సంవత్సరాలుగా వ్యవసాయసాగు చేసుకుంటు జీవనోపాధి పొందుతున్నాయని, తమ పొలాలకు వెళ్లే దారిలో వ్యవసాయభూమి ఉన్న ఓ రైతు తన భూమి వద్ద గేటు పెట్టి దారిమూసివేసే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపిస్తూ బుధవారం సదరు దళిత కటుంబాల వారు ఆ ప్రాంతంలో నిరసన వ్యక్తం చేసారు. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి గతంలో తహసిల్దార్‌కు కూడా ఫిర్యాదు చేసామని తెలిపారు. ఈ విషయంలో అధికారులు తమకు తగిన న్యాయం చేయాలని దళిత రైతులు రమేష్, వీరస్వామి, సురేష్ తదితరులు విజ్ఞప్తి చేసారు.

## పుస్తకాల గోదామును సందర్శించిన ఆర్‌జెడి

*కేసముద్రం, మే 14, ప్రభాతవార్త*

కేసముద్రం విలేజి ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పాఠ్య పుస్తకాల జిల్లా గోదామును ఆర్‌జెడి సత్యనారాయణరెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా మేనేజర్‌కు పలు అంశాలపై, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు జారీ చేసారు. ఈనెల 20నుండి జిల్లాలోని వివిధ మండలాలకు ఈ జిల్లా పాయింట్ నుండి పాఠ్యపుస్తకాలు తరలించడం జరుగుతుందన్నారు. ఈ విద్యాసంవత్సరంలో జిల్లాకు సుమారు 3.20 లక్షల పాఠ్యపుస్తకాలు అవసరం ఉండగా ఇప్పటి వరకు 2.22 లక్షల పుస్తకాలు గోదాముకు చేరుకున్నాయన్నాయని ఇంకా 97780 పాఠ్యపుస్తకాలు రావాల్సి ఉందని నిర్వాహకులు ఆర్‌జెడికి వివరించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ రవీందర్‌రెడ్డి, జిల్లా మేనేజర్ సిహెచ్ వెంకట్రామనర్సయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



# గూడూరు వార్త
గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## తునికి ఆకు సేకరణలో గాయపడిన వారికీ నష్ట పరిహారం అందించాలి : తుడుందెబ్బ

*కొత్తగూడ మే 14 ప్రభాత వార్త*

ఏజెన్సీ లో రెండో పంటగ భావించే తునికి ఆకు సేకరణలో ఇటీవల గాయపడిన వారికీ 5 లక్షలు నష్ట పరిహారం అందించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల రాము డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో అధ్యక్షులు పూనెం సందీప్ ఏర్పాటు చేసిన సమావేశంలో రాము మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో నివసించే



ఆదివాసులు వేసవి కాలంలో తునికి ఆకు సేకరణని రెండవ పంటగా భావిస్తారు. ఈ ఆకు సేకరించే క్రమంలో వారికి అడవిలో మృగాల నుండి ప్రాణ హాని ఉంటుంది. కావున వారు ఆకు సేకరణ సమయంలో గాయపడటం జరుగుతుంది. ఇటీవల ఉమ్మడి కొత్తగూడ మండల పరిధిలో తునికి ఆకు సేకరణలో భాగంగా కొత్తగూడ మండలం లక్షీ మ్రపురం గ్రామంలో ఇద్దరు మహిళలు తునికి చెట్టు ఎక్కి ఆకు కొస్తున్న సమయంలో ప్రమాదవశాస్తూ కిందపడి గాయాలపాలు కావడం జరిగిందన్నారు. అలాగే గంగారం మండలం కొడిశాల మిట్ట గ్రామం లో ఒక యువకుడికి, మామిడి గూడెం గ్రా్నమ లో ఒక మహిళ కు అడవి దున్న ఎదురు పడి తీవ్రంగా గయా పర్చడం జరిగిందన్నారు. తునికి ఆకు ఆయా యూనిట్ల కాంట్రాక్టర్స్ అలాగే ప్రభుత్వం స్పందించి తునికి ఆకు సేకరణలో గాయపడిన వారికీ ఒక్కొక్కరికి రూ. 5 లక్షల నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో మల్లెల రాము, పూనెం సందీప్, మల్లెల సారయ్య, నరేష్, కుంజ సాయి తేజ, కుంజ ముకేష్, కోరం సతీష్, కోరం సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యకాంత్ ను పరామర్శించిన అటవీ అధికారి మంగిలాల్

*గంగారం మే 14ప్రభాతవార్త*

గంగారం మండలంలోని కోడిశాల మిట్ట గ్రామంలో ఆకుల సేకరణకు వెళ్లి అడవి దున్న దాడిలో గాయపడిన సూర్యకాంత్ ను గంగారం అటవీ రేంజ్ అధికారి మంగిలాల్ బుధవారం పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే నష్టపరిహారం ను త్వరగా వచ్చేలా కృషి చేస్తానని అన్నారు, ఆకుల సేకరణకు వెళ్లే కూలీలు వంటరిగా కాకుండా గుంపులుగా వెళ్లాలని మండల ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ బాల, బిట్ అధికారులు భాస్కర్, పాపారావు, తదితరులు పాల్గొన్నారు



# భూ సమస్యల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

భూ సమస్యల దరఖాస్తులన్నింటిని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. బుధవారం జిల్లాలోని స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సందర్శించి, మంగళవారంతో ముగిసిన భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం గురించి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్‌లతో సమీక్షించి, కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రతీమాడ్యూల్‌లో వచ్చిన వివిధ భూసమస్యల దరఖాస్తుల పరిష్కారానికి పలుసూచనలు చేశారు. ఈ మేరకు సక్సెషన్, పెండింగ్ మ్యుటేషన్, మిస్సింగ్ నంబర్, భూ సేకరణ, కోర్టు కేసులు, డిజిటల్ సంతకం వంటి మాడ్యూల్‌లలోని సమస్యల పరిష్కారంలో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. అలాగే ఈ భూ సమస్యల దరఖాస్తులన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని



ఆదేశించారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో మొత్తం 1060దరఖాస్తులు రాగా, ప్రత్యేకంగా ఇప్పటివరకు తహసీల్దార్ కార్యాలయానికి 300దరఖాస్తులు వచ్చాయని, ఇంకా కూడా భూ సమస్యదారులు నేరుగా కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు సమర్పిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. అనంతరం స్థానికంగా గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో రైతుల నుంచి ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం బస్తాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణలో జాప్యం తగదని, ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు సంబంధిత అధికారులు కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని సూచించారు. అదే విధంగా రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ధాన్యం విక్రయంలో వివరాలతో కూడిన రసీదులు అందిస్తున్నారా? అని ఆరా తీశారు. కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంటవెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, లారీల కొరత లేకుండా చూడాలని, వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకొని, ధాన్యం తడవకుండా జాగ్రత్త వహించే బాధ్యత కేంద్ర నిర్వాహకులదేనని తెలిపారు. గోనె సంచులు, టార్పాలిన్ లు సరిపడా అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. రైతులు తేమశాతాన్ని పాటిస్తూ కొనుగోలు నిర్వాహకులకు సహకరించాలని కోరారు. ఈ పర్యవేక్షణలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, అన్ని మండలాల తహసీల్దార్‌లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం పర్యటనకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

**-ఈఓ కార్యాలయంలో భద్రతా ఏర్పాట్లపై సమీక్ష**

**-పాల్గొన్న కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, సిఎం భద్రతా అధికారి వాసుదేవరెడ్డి**

*కాళేశ్వరం, మే 14, ప్రభాతవార్త*

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గురువారం కాళేశ్వరం పర్యటనకు రానున్న సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టనున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, ముఖ్యమంత్రి భద్రతా అధికారి వాసుదేవరెడ్డి



తెలిపారు. బుధవారం కాళేశ్వరంలో ఈఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటనపై అధికారులతో భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలెవ్వరూ అసౌకర్యానికి గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. హెలికాప్టర్ ద్వారా గురువారం సాయంత్రం 5గంటలకు కాళేశ్వరం చేరుకుంటారని ముఖ్యమంత్రి రవాణా చేయు మార్గంలో పోలీస్ బందోబస్తు, బాంబ్ స్క్వాడ్, ట్రాఫిక్ కంట్రోల్, ఆయా విభాగాల సమన్వయంతో భద్రతా చర్యలు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. మార్గంలో బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి రెస్క్యూ బృందాల సేవలు వినియోగించనున్నట్లు తెలిపారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ప్రత్యామ్నయంగా జనరేటర్ సిద్ధంగా ఉంచాలని విద్యుత్ అధికారులకు సూచించారు. బందోబస్తు ప్రతి ఒక్కరి బాధ్యతని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, భూపాలపల్లి ఆర్డీఓ రవి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాలకు విస్తృత ఏర్పాట్లు

**-దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శైలజా రామయ్యర్**

*కాళేశ్వరం, మే 14, ప్రభాతవార్త*

సరస్వతి పుష్కరాలకు విస్తృత ఏర్పాట్లుదేవాదాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శైలజా రామయ్యర్ తెలిపారు. నేటి నుంచి 26వ తేదీ వరకు జరిగే సరస్వతి పుష్కరాల సందర్భంగా విచ్చేయు భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. బుధవారం సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరస్వతి మాతా విగ్రహం, ఘాట్ ప్రారంభోత్సవం చేస్తారని, పుష్కర స్నానమాచరించి స్వామి వారిని దర్శించుకుంటారని, అనంతరం త్రివేణి సంగమంలో మొట్ట మొదటి సారిగా కాశీ పండితులు నిర్వహించనున్న నదీ హారతిలో



పాల్గొంటారని తెలిపారు. మన రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా పెద్ద ఎత్తున పుష్కరాలు నిర్వహిస్తున్నామని జిల్లా యంత్రాంగం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, భక్తుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, మే 14 ప్రభాతవార్త :*



తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అర్హులైన అభ్యర్థులు తెలంగాణలోని అన్ని మీ సేవ కేంద్రాలలో లైసెన్స్ సర్వేశిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేయవచ్చని ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50పని దినాలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

**- అభ్యర్థుల అర్హతలు..:** ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండాలి) కనీసం 60శాతం మార్కులతోఐటీఐ డ్రాఫ్ట్స్ మెన్ (సివిల్)డిప్లొమా (సివిల్)బి.టెక్ (సివిల్) లేదా ఇతర సమానమైన అర్హత ఉండాలన్నారు.

**- దరఖాస్తు విధానం..:** దరఖాస్తు ఫారం, ప్రాస్పెక్టస్ను 2025, మే 5 నుండి మే 17వరకు మీసేవా కేంద్రాల ద్వారా మాత్రమే రూ.100/ చెల్లించి పొందవచ్చు. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ: 17.05.2025 (మీ సేవ కేంద్రాల్లో మాత్రమే).

**-ఫీజు వివరాలు..:** ఓసీ అభ్యర్థులకు రూ.10వేలు, బీసీ అభ్యర్థులకు రూ.5వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.2,500 ఉంటుందని, లైసెన్స్ కలిగిన సర్వేయర్లుగా మారేందుకు ఇదొక సువర్ణ అవకాశమని, అర్హత కలిగినటువంటి అభ్యర్థులు, తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మానేజ్మెంట్ నుండి విడుదల అయినటువంటి ఈ నోటిఫికేషన్‌ని సద్వినియోగ పరుచుకోవాలని ప్రకటనలో కలెక్టర్ పేర్కొన్నారు.

# ఉపాధ్యాయులు అభ్యసనా సామర్థ్యాలను పెంపొందించుకోవాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*



శిక్షణా కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయులు అభ్యసనా సామర్థ్యాలను పెంపొందించుకోవాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. స్థానిక అనంతారం మోడల్ స్కూల్లో జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ తరగతులను బుధవారం కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణ తరగతుల్లో నేర్చుకున్న అంశాలను తరగతి గదుల్లో అమలుపరుచాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల విద్యార్థులపై మరింత శ్రద్ధ వహించాలన్నారు. ఆంగ్లభాష, గణితంపై విద్యార్థులు మక్కువ పెంచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. తరగతి గదుల్లో లెర్నింగ్ లెవల్ పెంపొందించాలని ప్రత్యేక తరగతులు తీసుకోవాలని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు సాధించిత అత్యుత్తమ ఫలితాలకు అనుసరించిన పద్దతులు 7,8,9తరగతుల్లో అనుసరించాలని పెర్కొన్నారు. ఆర్.జె.డి సత్యనారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్‌రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఎసిజి శ్రీరాములు, ప్రోగ్రాం అధికారులు చంద్రశేఖర్ ఆజాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సహకార సంఘాల సభ్యుల వ్యాపార అభివృద్ధి కై అవగాహన సదస్సు

*ములుగు, మే 14, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని గిరిజన సహకార సంఘాల పరిధిలో ఉన్న సభ్యులకు వ్యాపార అభివృద్ధి ప్రణాళిక పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్. జెర్సన్ డైరెక్టర్ ఐ సి ఎం హైదరాబాద్ వారు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సహకార సంఘ సభ్యులు వ్యాపారం మెలకువలు నేర్చుకోవాలని ప్రణాళిక పై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. వ్యాపారం ఆశించిన మేరకు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్. శ్యామ్ కుమార్, శ్రీ జనార్ధన్ రెడ్డి, జిల్లా సహకార కార్యాలయం నుండి రాజేష్, చంద్రశేఖర్, జిల్లా సహకార సంఘం సీఈవోలు రైతులు సభ్యులు డైరెక్టర్లు హాజరైనారు.